ప్రజాశక్తి

శుక్రవారం 1 సెప్టెంబర్ 2023   8 పేజీలు





గుంటూరు   పల్నాడు

బెధరగొడుతున్న బియ్యం, పప్పులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

కూరగాయల ధరలు కాస్తంత తగ్గినా బియ్యం, పప్పుదినుసులు ధరల పెరుగుదల కొనసాగుతోంది. రెండు నెలల నుంచి ఈ పెరుగుదల ఎక్కువగా ఉంది. సాదారణ బియ్యం ధరలు కిలో రూ.50 వరకు ఉన్నాయి. మూడు నెలల క్రితం రూ.40 పలికిన బియ్యం రూ.50 నుంచి క్రమంగా రూ.60 వరకు పెరిగింది. అంతేగాక సోనా మసూరి బియ్యంలో పలువురు వ్యాపారులు నేరుగా రేషన్ బియ్యం కలిపి విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నా రైసు మిల్లర్లు, బియ్యం వ్యాపారుల అక్రమాలపై అధికారులు కన్నెత్తి చూడటం లేదు. కందిపప్పు కిలో రూ.160 నుంచి రూ.170కి పెరిగింది. 3 క్రితం కిలో కందిపప్పురూ.100 ఉండగా గత నెలలో రూ.140కు పెరిగింది. ఈనెలలో రూ.30 మరో పెరిగింది. మినపగుళ్ళ రూ.100 నుంచి రూ.130కి పెరిగాయి. వేరుశనగ గుళ్ళ రూ.130 నుంచిరూ.160 పలుకుతుండగా పచ్చి పప్పు మాత్రం రూ.80కి పెరింది. పుట్నాల పప్పు రూ.90 నుంచి రూ.120కి పెరిగింది. కందిపప్పు విదేశాలనుంచి ఎక్కువగా దిగుమతి అవుతున్నట్టు వ్యాపారులు తెలిపారు. దేశీయంగా కందిపప్పు నిల్వలు లేకపోవడం వల్ల బర్మా, సౌత్ ఆఫ్రికా దేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నారని వ్యాపారులు తెలిపారు. ప్రస్తుతం కందులు క్వింటాళ్ ఏకంగా రూ.12 వేలకు పెరిగాయి. రైతుల వద్ద గరిష్టంగా రూ.8 వేలు కొనుగోలు చేశారు. కానీ ప్రస్తుతం కందిపప్పు మాత్రం రూ.160కు అమ్మడం విశేషం. ప్రభుత్వం రేషన్‌కార్డులపై కందిపప్పు సరిగా సరఫరా చేయడం లేదు.

ఉపశమనం కలిగిస్తున్న కూరగాయలు



ఇదిలా ఎండగా కూరగాయల ధరలు తాత్కాలికంగా తగ్గాయి. గత మే, జూన్‌లో కురిసిన వర్షాలతో సాగు చేసిన ఉత్పత్తులు ప్రస్తుతం మార్కెట్‌లోకి వస్తున్నాయి. దీంతో ధరలు కొంత మేరకు తగ్గాయి. అయితే ప్రస్తుతం పంటలు ఎదుగుదల దశలో ఉన్న కూరగాయాల తోటలకు వర్షాభావం వెంటాడుతోంది. దీంతో రానున్న కాలంలో ఉత్పత్తులు తగ్గి మళ్లీ ధరలు పెరిగే అవకాశం ఉందని రైతులు తెలిపారు. గతనెలలో టమోటా కిలో గరిష్టంగా రూ.150 నుంచి 180 వరకు పలికింది. రైతు బజార్లలో ప్రభుత్వం కిలో రూ.50కి అందిస్తున్నట్టు ప్రకటించినా అవి వినియోగదారులకు పరిమితంగానే దక్కాయి.

గత నెలలో అన్ని రకాల కూరగాయల ధరలు కిలో రూ.30కి తగ్గలేదు. ప్రస్తుతం బెండకాయలు, టమోటా, దొండకాయలు, క్యాబేజి, పొట్లకాయలు ధరలు కొంత మేరకు తగ్గాయి. పచ్చిమిర్చి ధర కూడా గతనెలలో రూ.100 వరకు పలికింది. ప్రసుత్తం రూ.34కు తగ్గింది. బంగాళదుంపల ధరలు తప్ప మిగతా అన్ని రకాల కూరగాయల ధరలు గతనెలలో దాదాపు రూ.40-50 వరకు చేరాయి. ప్రస్తుతం అన్ని రకాల కూరగాయల ధరలు తగ్గుముఖం పట్టాయి. గురువారం రైతు బజార్లలో టమాట రూ.26, వంకాయ రూ.23, బెండరూ.14, మిర్చి రూ.34, కాకరరూ.35, బీర 28, క్యాలీఫ్లవర్ రూ.30, క్యాబేజి రూ.20,క్యారెట్ రూ.36, దొండ రూ.19, బంగాళదుంప రూ.24, ఉల్లిపాయలు రూ.32, గోరుచిక్కుడు 28, దోస రూ.19, సొర రూ.10, పొట్ల రూ.16, పెద్దచిక్కుడు రూ.45, చామదుంప రూ.33, బీట్‌రూట్ రూ.27, క్యాప్సికమ్

▶ 2లో



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న నాయకులు

ఎండిపోతున్న పైర్లు

- పరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి
- పొలాలను పరిశీలించిన రైతు, కౌలురైతు సంఘాలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వర్షాల్లేక, పొలాలకు నీరందక పత్తి, మొక్కజొన్న, కంది పైర్లు ఎండిపోతున్నాయని, రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతు, కౌలురైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నరసరావుపేట మండలంలోని ఉప్పలపాడు, ఎలమంద, గురవాయిపాలెం తదితర గ్రామాల్లో పొలాలను నాయకులు గురువారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి పరిస్థితిని అడిగారు. అనంతరం నరసరావుపేటలోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో విలేకర్లకు వివరాలు చెప్పారు. రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ నరసరావుపేట మండల పరిధిలో 18 వేల ఎకరాలకు పైగా సాగుభూమి ఉంటే 1600 ఎకరాలే సాగైందని, ఇందులో 1000 ఎకరాలకు పైగా పత్తి, 400 ఎకరాలకు పైగా మొక్కజొన్న, 200 ఎకరాల వరకు కంది ఉందని చెప్పారు. వర్షాభావం నేపథ్యంలో పైర్లు ఎండిపోతున్నాయని తెలిపారు. ఎకరాకు రూ.20 వేల వరకూ పెట్టుబడులయ్యాయని, ఆ పెట్టుబడి వెనక్కు వచ్చే పరిస్థితి లేదని అన్నారు. మరోవైపు కొత్తగా సాగుకు సిద్ధమైన రైతులు ఇప్పటికే పలుమార్లు దుక్కులు దున్నారని, ఇందుకుగాను ఎకరాకు రూ.6-8 వేలు ఖర్చు చేస్తున్నారని చెప్పారు. గతంలో నాగార్జునసాగర్ జలాశయంలో డెడ్ స్టోరేజ్‌లో

▶ 2లో



2 లో

భారీగా బయో నకిలీ ఉత్పత్తులు స్వాధీనం

గుంటూరులో రూ.9.18 లక్షల సరుకు పట్టివేత

అప్రైజర్ ఘరానా మోసం

ఖాతాదార్ల బంగారంతో పరారీ

రూ.65 లక్షలకుపైగా టోకరా

ప్రజాశక్తి - యడ్లపాడు

రుణాల కోసం తనఖా పెట్టడానికని ఖాతాదార్లు తెచ్చిన బంగారంతో అప్రైజర్ ఉడాయించాడు. మండల కేంద్రమైన యడ్లపాడులోని యూనియన్ బ్యాంకులో బుధవారం జరిగిన ఈ ఘరానీ మోసం బ్యాంకు మేనేజర్ ఫిర్యాదుతో గురువారం వెలుగు చూసింది. వివరాల ప్రకారం.. యడ్లపాడుకు చెందిన నిడమానూరు హరీష్ స్థానిక యూనియన్ బ్యాంకులో గోల్డ్ అప్రైజర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం బ్యాంకులో తనఖా పెట్టిన ఖాతాదారుల బంగారం సుమారు 304 గ్రాములు బ్యాంకులో జమ చేయాల్సి ఉన్నా చేయలేదు. పైగా మధ్యాహ్నం నుండి హరీష్ బ్యాంకుకు రాకపోవడం, అతని ఫోన్ స్విచ్ ఆఫ్ అయి ఉండటంతో అనుమానం వచ్చిన బ్యాంకు సిబ్బంది సిసి కెమెరాలను పరిశీలించారు. భోజన విరామసమయానికి ముందు తనఖాకు వచ్చిన

▶ 2లో



సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం, లక్ష్మణరావు తల్లిదండ్రుల చిత్రపటాలకు పూలమాలలేస్తున్న అతిథులు

ఉపాధ్యాయునికి ఏదీ ప్రత్యామ్నాయం కాదు

- ఇంగ్లీష్ మీడియంలో శిక్షణిప్పించేందుకు సిద్ధం
- ఏ ప్రాంతంలోనైనా అంకిత భావంతో పని చేయాలి
- ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్
- కెవిఆర్ - జయలక్ష్మి ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఎంత సాకేతికత అయినా ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాదని, వారిని వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ సమాజ శ్రేయస్సు కోసం పాటు పడేలా చేయడమే కెవిఆర్ - జయలక్ష్మి ఎడ్యుకేషన్ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్‌హాల్‌లో గురువారం ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ ప్రతిభా పురస్కారాల మహోత్సవ నిర్వహించారు. ముఖ్య

▶ 2లో



పెదకాకానిలో మాట్లాడుతున్న పాశం రామారావు

4,5 లో

భారాలపై పోరాటాల్లో కలిసి రండి

ప్రచారభేరిలో సిపిఎం పిలుపు

స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లో గుంటూరుకు 3వ ర్యాంకు

పేజీ 8

భారీగా బయో నకిలీ ఉత్పత్తులు స్వాధీనం

గుంటూరులో రూ.9.18 లక్షల సరుకు పట్టివేత

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

అనుమతులు లేకుండా, నాణ్యతలేని నకిలీ పురుగు మందులు, బయోస్టిమ్లెంట్స్‌ను అక్రమంగా విక్రయిస్తున్న వారిని గుర్తించి రూ.9.18 లక్షల సరకును విజిలెన్సు అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ ఎన్ఫోర్సుమెంట్ అధికారులు, స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి గుంటూరు నగరంలోని ట్రాన్స్‌పోర్ట్ పార్శిల్ ఆఫీసుల్లో తనిఖీలు నిర్వహించారు. గ్రంధి ట్రాన్స్‌పోర్ట్ సర్వీసెస్ ఆఫీసులో ఓంకార్ క్రాప్ సైన్సెస్ వారు అనుమంతి లేకుండా పురుగు మందులు తయారు చేసి, రవాణా చేసి అమ్ముతుండగా మూడు బ్రాండ్‌లకు చెందిన రూ.85,180 విలువైన 30 లీటర్ల సరుకును స్వాధీనం చేసుకున్నారు. న్యూ మార్నింగ్‌స్టార్ ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీస్ ఓం బయో ఆర్గానిక్స్ - ఓంకార్ క్రాప్ సైన్సెస్ వారిచే అక్రమంగా రవాణా అయిన రూ.90,120 విలువైన ప్రామిస్ 20 లీటర్లు, ఆర్‌ఆర్‌ఆర్ బ్రాండ్ 10 లీటర్ల పురుగు మందులను స్వాధీనం చేసుకున్నారు. అమ్మ ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీస్ సూపర్ 30 లీటర్లు, ఎమేజ్ 5 కిలోలు, ఫిదా 10 కిలోలు, గ్రో గ్రీన్ 50 లీటర్లు సుఫలా 60 లీటర్లు స్వాధీనం చేసుకోగా వీటి విలువ రూ.7,43,110 అని నిర్ధారించారు. వీటిపై క్రిమినల్ కేసుల నమోదుకు వ్యవసాయాధికారులను ఆదేశించారు. తనిఖీల్లో విజిలెన్స్, ఎన్ఫోర్స్‌మెంట్ వ్యవసాయాధికారి వాసంతి, ఇన్‌స్పెక్టర్లు శ్రీహరిరావు, శ్రీనివాసులురెడ్డి, ఎస్ఐలు రామచంద్రయ్య, మల్లికార్జునరెడ్డి, స్థానిక వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లో గుంటూరుకు 3వ ర్యాంకు

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్.క్యాప్) చేపట్టిన స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లో గుంటూరు నగరానికి జాతీయ స్థాయిలో 3వ ర్యాంకు, దక్షిణ భారతదేశంలో మొదటి ర్యాంకు దక్కిందని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, నగర కమిషనర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ క్యాప్ పోటీల్లో దేశ వ్యాప్తంగా 131 నగరాలు పోటీ పడ్డాయని, అందులో 10 లక్షలలోపు జనాభా కేటగిరీలో గుంటూరు నగరానికి 3వ ర్యాంకు దక్కిందని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో ఈ అవార్డు పొందిన ఏకైక నగరం గుంటూరేనని తెలిపారు. జాతీయ కాలుష్య నియంత్రణ మండలి 131 నగరాల్లో స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ అంశాలను పరిశీలించి 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఉత్తమ నగరాలను సిఫార్సు చేసిందని, ఈ అవార్డును సెప్టెంబర్ 7న మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నగరంలో కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అందిస్తారని తెలిపారు. నగర ప్రజలు, అధికారుల సహకారంతోనే జాతీయ స్థాయిలో గుంటూరు నగరానికి ఉత్తమ ర్యాంక్ లభించిదని వారు పేర్కొన్నారు. కాగా 10 లక్షలలోపు జనాబా కేటగిరిలో తొలి మూడు స్థానాల్లో వరుసగా అమరావతి (మహారాష్ట్ర), మొర్దాబాద్, గుంటూరు నిలిచాయి.

రచయితలు ప్రజల్ని చైతన్యపరచాలి

ప్రజాశక్తి-గుంటూరు

దేశం నేడు ఎన్నో ప్రమాదాలను ఎదుర్కొంటుందని, ఈ తరుణంలో ప్రజలను చైతన్యపరచి అప్రమత్తం చేయాల్సిన బాధ్యత రచయితలు కళాకారులపై ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులుగా పెనుగొండ లక్ష్మీనారాయణ ఎన్నికైన సందర్భంగా అవగాహన ఆధ్వర్యంలో స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో అభినందన సభ నిర్వహించారు. అరసం ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ప్రముఖ కవి, సాహితీవేత్త డాక్టర్ పాపినేని శివశంకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ప్రముఖ సాహితీవేత్తలు ప్రేంచంద్, ముల్కరాజ్ ఆనంద్, సజ్జాద్ జహీర్ తదితర మహామహులు నిర్వర్తించిన బాధ్యతల్ని శక్తివంచనలేకుండా లక్ష్మీనారాయణ కొనసాగిస్తారని వక్తలు ఆకాక్షించారు.



బిసిలను నిర్లక్ష్యం చేస్తున్న వైసిపి ప్రభుత్వం : కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి, పిడుగురాళ్ల

రాష్ట్రంలో బాగా వెనుకబడిన తరగుతుల ప్రజల కోసం గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన మోస్టు బ్యాక్‌వార్డు క్లాస్ కార్పొరేషన్‌ను వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని టిడిపి బిసి విభాగం కన్వీనర్, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. గుంటూరులోని టిడిపి జిల్లా కార్యాలయం, పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో నిర్వహించిన వెనుకబడిన జాతుల విముక్తి దినోత్సవ సభల్లో ఆయన మాట్లాడారు. వెనుకబడిన తరగతుల్లో వివిధ జాతులవారు ఇప్పటికీ అన్ని రంగాలలో విద్య, ఉద్యోగ, రాజకీయ రంగంలో వెనుకబడి సమాజంలో వివక్షతకు గురి అగుతున్నారని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఎంబిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థిక వెసులుబాటును కల్పించారని, కానీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యంబిసి కార్పోరేషన్‌ను నిర్వీర్యం చేసి వారిని అణిచివేతకు గురిచేసిందన్నారు. పేరుకు 52 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు లేకుండా చేశారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ఎంబీసీ కార్పొరేషన్ ని మరలా పునరుద్ధరించి సంచార, విముక్త జాతులకు ఆర్థిక పరమైన సహకారం అందించాలని డిమాండ్ చేశారు. సంచార, విముక్త జాతుల వారి పిల్లలకు ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసి నిర్బంధ విద్యను అందించాలని, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరి సంచార, విముక్త జాతుల వారికి కూడా అట్రాసిటీ చట్టాన్ని ఏర్పాటు చేసి వారికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, వి.గురుమూర్తి, టి.చంద్రశేఖర్ యాదవ్, ఎస్.కనకాచారి కె.వేణుగోపాల్, మణికంఠ,పాల్గొన్నారు.

కిషోర బాలికలకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-తెనాలి: స్థానిక కొత్తపేటలోని మున్సిపల్ బాలికోన్నత పాఠశాల్లో కిషోర బాలికలకు స్పర్శపై అవగాహన కల్పించారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సులో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో న్యాయవాది ప్రత్యూష ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మహిళలకు రక్షణ కవచంగా ఉన్న దిశ యాప్‌పై అవగాహన కల్పించారు. యుక్త వయస్సులో ఉన్న బాలికలు గుడ్‌టచ్, బ్యాడ్ టచ్



గురించి తెలుసుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివబసవమ్మ, వీరాంజనేయులు, లీగల్ సర్వీసెస్ అధారిటీ నుంచి మహమ్మద్, విద్యార్థినులు పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో రూ.40 లక్షలతో ఐసియు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.40 లక్షలతో ఆధునాతమైన వెంటిలేటర్ ఐసియును అభివృద్ధి చేస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఆసుపత్రిలోని స్టెప్ డౌన్ ఐసియును రూ.40 లక్షలతో నిర్మిస్తున్న పనులను గురువారం ఆయన పరిశీలించారు. వెంటిలేటర్ పై ఉన్న రోగులకు ప్రైవేట్ ఆసుపత్రిలో రూ.50 వేల నుంచి రూ.లక్ష రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. వెంటిలేటర్ కోసం రోగుల సహాయకులు పరుగులు పెట్టె పరిస్థితి ఇక నుంచి కనిపించదని ఆయన అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కష్ణ బాబు ఈ ఆసుపత్రి అభివద్ధి కోసం రూ.5 కోట్లు కేటాయించారని చెప్పారు. కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్ యం ఒ డాక్టర్ సతీష్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ డిఎస్ఎస్ శ్రీనివాసప్రసాద్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని, సమీనా బేగం పాల్గొన్నారు.

రెండో ఆపరేషన్ థియేటర్ కోసం శంకుస్థాపన

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి లో గురువారం రెండో ఆపరేషన్ థియేటర్‌లో విస్తరణ పనుల కోసం డాక్టర్ కిరణ్ కుమార్ శంకుస్థాపన చేశారు. అత్యవసర కేసుల కోసం రెండో థియేటర్‌ను అన్నీ హంగులతో సిద్ధం చేస్తున్నామని చెప్పారు. అత్యవసర వైద్యం రోగులకు చేరువ కావాలన్నదే లక్ష్యంగా పని చేయాలనీ ఆయన ఆదేశించారు.

వైద్యుని ఉద్యోగ విరమణ

ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యూ.సుధీర్ గురువారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా సుశత హాలులో డాక్టర్ సుధీర్‌కు ఆత్మీయ అభినందన సభ జరిగింది. డాక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం డాక్టర్ సుధీర్ దంపతులను ఫార్మాసిస్ట్ సిబ్బంది శాలువా కప్పి సత్కరించారు.

ఉపాధ్యాయునికి ఏదీ ప్రత్యామ్నాయం కాదు

(మొదటి పేజీ తరువాయి)

అతిథులుగా జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, డిఇఒ కె.శామ్యూల్ హాజరై ఎంపికైన ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు. సభకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అధ్యక్షత వహించగా లక్ష్మణరావు మాట్లాడుతూ 2008 నుండి తమ తల్లిదండ్రుల పేరిట ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. విద్య పరంగా వెనుకబడిన పల్నాడు జిల్లాలో ఫలితాలే ఉపాధ్యాయుల పని తీరుకు నిదర్శనమన్నారు. జిల్లాలో విద్యావ్యవస్థ, ప్రజల జీవన పరిస్థితులు మెరుగవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకు మనసుపు పెట్టి పాఠాలు చెప్పే ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయుడే అన్నారు. పల్నాడు జిల్లాకు మణిహారమైన వరికపూడిశెల ప్రాజెక్ట్ 60 ఏళ్లుగా కలగా ఉందని, పనులు మొదలయ్యేలా కృషి చేయాలని కోరారు.

ఎంపి మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా కొన్ని అంశాల్లో ప్రజా ప్రతినిధులకు, ఉపాధ్యాయులకు కొంత దూరం పెరిగిందని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తాను ఏ గ్రామానికి పర్యటనకు వెళ్లిన తప్పనిసరిగా గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి అక్కడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆంగ్ల మాధ్యమంపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పించేందుకు తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు.

కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సాంకేతికతను అందిపుచ్చుకొని ఎప్పటికప్పుడు పనితీరును మెరుగుపరుచుకోవాలని చెప్పారు. పల్నాడు జిల్లా ఉపాధ్యాయుల పనితీరు బ్రహ్మాండంగా ఉందని, విద్యాపరంగా జిల్లాను ఏడో స్థానంలో నిలిపారని అభినందించారు. పదవ తరగతిలో పాఠశాల ఉత్తీర్ణత శాతంతో సంబంధం లేకుండా విద్యార్థి శక్తిసామర్థ్యాలు వెలిగితీయడమే లక్ష్యంగా పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. కొన్ని ప్రాంతాలలో పని చేసేందుకు ఉపాధ్యాయులు అనాసక్తిగా ఉంటున్నారని, ప్రజలు ఉంటేనే ప్రజాప్రతినిధులు ఉంటారని, అలాగే విద్యార్థులుంటేనే ఉపాధ్యాయులు ఉంటారనే విషయం గుర్తించాలన్నారు. ఏ ప్రాంతంలోనైనా అంకితభావంతో పని చేయాలని కోరారు. విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు, ప్రజలతోనూ స్నేహపూర్వక సంబంధాలు నెలకొల్పాలని సూచించారు.

అనంతరం ప్రతిభ పురస్కారాలకు ఎంపికైన 34 మంది ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు ప్రైవేటు పాఠశాలల కళాశాలల నిర్వాహకులకు పురస్కారాలు ప్రదానం చేసి సత్కరించారు. తొలుత ప్రజానాట్య మండలి కళాకారులు గేయాలు ఆలపించడంతోపాటు సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. వీరికి ప్రోత్సాహకంగా ట్రైనిటాట్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ పాతూరి కోటేశ్వరమ్మ రూ.5 వేలు బహుకరించారు.

అప్రైజర్ ఘరానా మోసం

(మొదటి పేజీ తరువాయి)

బంగారాన్ని హరీష్ తన జేబులో పెట్టుకోవడం కనిపించింది. హరీష్ ప్రవర్తనపై అనుమానంతో ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వగా వారొచ్చి బ్యాంకులో ఇప్పటి వరకు 1886 ఖాతాల్లో తనఖాకు పెట్టిన బంగారాన్ని పరిశీలించడానికి ఆడిట్ అధికారులను పిలిపించారు. అడిట్ అధికారులు బుధ, గురువారాల్లో సుమారు 500 ఖాతాలను పరిశీలించగా 30 ఖాతాల్లో హరీష్ వేరువేరు పేర్లతో బినామీగా నకిలీ బంగారం తాకట్టు పెట్టి రూ.40 లక్షలు తీసుకునట్లు తేలింది. బుధవారం తీసుకెళ్లిన బంగారం విలువ మరో రూ.25 లక్షలు ఉంటుందని, దీనిపై పోలీసులకు సమాచారం ఇచ్చామని, పూర్తి స్థాయిలో ఆడిట్ నిర్వహించి ఎంత మేరకు మోసం చేసింది నిర్ధారించి పోలీసులకు పూర్తి సమాచారం ఇస్తామని మేనేజర్ తెలిపారు. ఖాతాదారులు తనఖా పెట్టిన బంగారం బ్యాంకులోనే ఉందని, ఎవరూ ఆందోళనకు గురికావొద్దని చెప్పారు. మిగతా ఖాతాల ఆడిట్ కొనసాగుతుందని అన్నారు. అయితే ఇంకా ఆడిట్ జరగాల్సిన ఖాతాల్లో ఏమైనా నకిలీ బంగారం ఉందని తేలితే మోసం చేసిన మొత్తం విలువ మరింత పెరుగుతుంది.

ఎండిపోతున్న పైర్లు

(మొదటి పేజీ తరువాయి)

నీరున్నా ఆరుతడి పంటలకు సరఫరా చేశారని, ఇప్పుడు జిల్లా నుండి జలవనరుల శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నా నీరు మాత్రం ఇవ్వడం లేదని విమర్శించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికీ 20 శాతమే సాగైందని, ఈ క్రమంలో కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులతోపాటు కూలీలు, వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన కార్మికులకు పనులు లేకుండా పోయాయని, వారికీ ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెబుతున్నా విత్తనాలు, ఎరువులపై రైతులకు అవగాహన కల్పించడం లేదని, ఇప్పటికైనా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామారవు మాట్లాడుతూ సాగుదారుల్లో 70 శాతం మంది కౌల్దార్లేనని, ఎకరాకు రూ.15-20 వేల వరకు కౌలు చెల్లించి ఇప్పుడేమీ పాలుపోలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2 నెలల వయస్సున పత్తి మొక్కలు గిడసబారిందని, మొక్కజొన్నదీ అదే పరిస్థితని చెప్పారు. అధికారులు సత్వరమే స్పందించి పంటనష్టం అంచనాలు వేసి పరిహారం అందించాలన్నారు. లేకుంటే ఆందోళన చేస్తామని చెప్పారు. పరిశీలనలో రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు, నాయకులు కె.ఆంజనేయులు, రైతులు కె.వెంకటేశ్వర్లు, వీర్ల వెంకటేశ్వర్లు, పి.అంకమ్మరావు, షేక్ సుభాని పాల్గొన్నారు.

బెధరగొడుతున్న బియ్యం, పప్పులు

(మొదటి పేజీ తరువాయి)

రూ.40, బీన్స్ రూ.84, ఆకు కూరలు కట్ట రూ.10 పలుకుతున్నాయి. మరో వైపు ఉల్లిపాయల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. రైతు బజార్లలో జూన్‌లో రూ.17, జులైలో రూ.22 పలికిన ఉల్లిపాయల ధరలు ఆగస్టులో రూ.32కు పెరిగాయి. బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.40కి చేరుతున్నాయి.

'యువగళం'కు సంఘీభావ పాదయాత్రలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులను అధిగమించి యువనేత లోకేష్ ప్రారంభించిన యువగళం పాదయాత్ర 200 రోజులకు చేరుకున్న సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) ఆధ్వర్యంలో గురువారం సాయిబాబా రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావ పాదయాత్ర జరిగింది. ఈ సందర్భముగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో లోకేష్ అడిగిన ప్రశ్నలకు బదులు ఇవ్వలేని ప్రభుత్వం ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేసినా ప్రజల మధ్యలోనే ప్రభుత్వంపై పోరాటం చేశారని అన్నారు. స్థానిక శనకాయల ఫ్యాక్టరీ నుండి బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ సర్కిల్ వరకు భారీ పాదయాత్ర జరిగింది. తూర్పు నియోజకవర్గం ఇన్‌ఛార్జి నసీర్ అహ్మద్, నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ గారు కార్పొరేటర్లు పోతురాజు సమత, భారతి,అశోక్,నాయకులు చంద్రశేఖర్, గోళ్ళ ప్రభాకర్, దయారత్నం , ఫిరోజ్,వాణి,వజ్జా లక్ష్మి, జమీర్ , హుదూస్, చిలక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు **తెనాలి:** మాజీ మంత్రి అలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో పట్టణంలో సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డు నుంచి ప్రారంభమైన యాత్ర శివాజీ చౌక్, గాంధీ చౌక్, మెయిన్ రోడ్ మీదుగా మార్కెట్ కూడలికి చేరుకుంది .అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి ఆలపాటి తోపాటు పార్టీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు టి హరిప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు వంగా సాంబిరెడ్డి, ఈదర పూర్ణచంద్, పెండ్యాల వెంకటరావు, జె మహేష్ వై అనిత జె.రేణుక, బోయపాటి అరుణ ఎం. జయలక్ష్మి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **పొన్నూరు రూరల్ :** స్థానిక ఐలాండ్ సెంటర్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు టిడిపి నాయకులు పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబు రావు, పొన్నూరు పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - పల్నాడు జిల్లా:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర సాహస యాత్రగా రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు. పట్టణంలో పెద్ద ఎత్తున సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు.నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నుండి పల్నాడు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి పాదయాత్రను ప్రారంభించారు. డప్పు వాయిద్యాలు,తీన్మార్ దరువుల మధ్య పాదయాత్ర కొనసాగింది. సంఘీభావ పాదయాత్రలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు,రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు,పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్,నరసరావుపేట మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **సత్తెనపల్లి రూరల్:** మాజీ మంత్రి టిడిపి ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు గురువారం పాదయాత్ర చేశారు. బస్టాండ్ సెంటర్ నుండి ఐదులాంతర్ల సెంటర్ నుండి గడియార స్తంభం మరియు గాంధీ బొమ్మ సెంటర్,తాలూకా సెంటర్ మీదుగా సత్తెనపల్లి పట్టణంలో మూడు కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగింది. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి కన్నా లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.**పిడుగురాళ్ల:** గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పిడుగురాళ్ల పట్టణంలో గురువారం సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యాలయం నుండి ప్రారంభించిన ర్యాలీ ఇలాంటి సెంటర్ మీదుగా స్టేట్ బ్యాంక్ వద్దకు చేరుకొని తిరిగి ఎమ్మార్వో కార్యాలయం వరకు నిర్వహించారు. **వినుకొండ:** పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో యువ గళం సంఘీభావ పాదయాత్ర బొల్లాపల్లి మండలం మూగ చింతలపాలెం నుండి ప్రారంభమై మండల కేంద్రం బొల్లాపల్లి వరకు కొనసాగింది. పాదయాత్రలో ఆయా గ్రామాల్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, బారెడ్డీ వెంకటేశ్వర రెడ్డి, పెసలు వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.**అమరావతి:** మండల కేంద్రమైన అమరావతిలో టిడిపి శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. ముందుగా సత్తెనపల్లి క్రాస్ రోడ్ జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆలయం నుండి స్థానిక బుద్ధా ప్రాజెక్టు వరకు ర్యాలీ నిర్వహించి కేకును కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లాది విష్ణు, కన్య ధార వసంతరావు,భవిరిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.**మాచర్ల:** మండలంలో సంఘీభావ యాత్ర చేపట్టారు కొత్తపల్లి అడ్డరోడ్డు నుండి భైరవుని పాడు గ్రామం వరకు మూడు కిలోమీటర్ల యాత్ర కొనసాగింది పాదయాత్ర ప్రారంభం సందర్భంగా టిడిపి నేత జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అంజయ్య, శ్రీను, రవి, సిద్దయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. **పెదకూరపాడు:** పెదకూరపాడు లోని టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేశారు.


గుంటూరులో..


నరసరావుపేటలో..

లారీ ఢీ కొని ఒకరు దుర్మరణం



ప్రజాశక్తి - తుళ్లూరు

లారీ ఢీ కొనడంతో వ్యక్తి దుర్మరణం పాల య్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెద పరి మికి చెందిన కొల్లి సాంబిరెడ్డి వ్యక్తిగత పనుల నిమిత్తం గురువారం స్కూటీ పై తుళ్లూరు వస్తుండగా అనంతవరం వైపు వెళ్లే రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. లారీ చక్రం సాంబిరెడ్డి నడుం పై గుండా పోవడంతో శరీరం చిధ్రమైంది.అతను అక్కడికక్కడే మతి చెందాడు. లారీ డ్రైవర్ పరారయ్యాడు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తు న్నారు.



తాగునీటి పైపులైనుకు మరమ్మతు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక నెహ్రూనగర్ నుండి లక్ష్మీపురంకు త్రాగునీటి సరఫరా జరిగే 800 డయా పైప్ లైన్‌కు సంజీవయ్య నగర్ రైల్వే గేటు వద్ద ఏర్పడిన లీకు మరమ్మతు పనులు గురువారం ఉదయం నుండి యుద్ధప్రాతిపదికన చేస్తున్నట్లు నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. పైప్‌లైన్‌కు సంజీవయ్య నగర్ రైల్వే గేటు వద్ద లీకులు ఏర్పడటంతో ఇంజినీరింగ్ అధికారులు వేగంగా చేస్తున్నారన్నారు. లీకు మరమత్తు కోసం అవసరమైతే అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, మరమ్మతు పనులు పూర్తి చేసి, త్రాగునీరు సరఫరా యధావిధిగా జరిగే వరకు ఇంజినీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పనులను శుక్రవారం రాత్రికి పూర్తి చేసి, శనివారం ఉదయం పాక్షికంగా, సాయంత్రం నుండి యధావిధిగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 25,917
మిర్చి ఎగుమతి	: 24,927
మిర్చి నిల్వ	: 12,038

మిర్చి ధరలు

రూపాయలలో

334	9,500 - 23,500
నెం.5	10,000 -18,500
273	12,000 - 17,000
341	9,500 - 22,000
సూపర్ 10	20,300 - 21,500
	నాన్ ఎసి
తేజ	9,000 - 24,000
బడిగి	12,000 - 26,000
దేవనూరు డీలక్స్	13,500 - 21,000
తాలుకాయలు	5,000 -14,500
	ఎసి
334	12,000 - 22,500
నెం.5	17,500 - 21,000
341	13,000 - 22,000
తేజ	13,500 - 24,300
బడిగి	14,000 - 25,000
దేవనూరు డీలక్స్	21,000 - 23,000
తాలుకాయలు	6,000 -13,000

9న జాతీయ లోక్‌అదాలత్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు త్వరత గతన పరిష్కారం కొరకు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పి ఆరిఫ్ హఫీజ్ కోరారు. ఈనెల 9వ తేదీన ఆయా న్యాయస్థానాల్లో జరిగే అదాలత్‌లో కక్షిదారులు అవగాహన కల్పిస్తూ ఇరు పక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వీలు అయినంత వరకు ఎక్కువగా కేసు లను డిస్పోజల్ చేయాలని చెప్పి జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో 9 వ తేదిన జాతీయ మెగా లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన క్రిమినల్, సివిల్, రోడ్డు ప్రమాదాలు మరియు కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులలో ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరించాలని అదేవిధంగా కోవిడ్ కేసులు మరియు ఎక్సైజ్ కేసులను కూడా వీలైనంతవరకు ఎక్కువగా డిస్పోజల్ చేయాలని చేయాలని పోలీస్ అధికారులకు తెలిపారు. కోర్టు వారు ఇచ్చిన నివేదిక, మరియు జిల్లా పోలీసు స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసుల ప్రకారం రాజీ పడటానికి అవకాశం ఉన్న కేసులలో కక్షిదారులకు నోటీసులు జారీ చేసి ఇరు పక్షాల వారిలో మెగా లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు.

కార్యకర్తలకు గుర్తింపునిస్తాం : అప్పిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి కార్యకర్తలకు తగిన గుర్తింపు,గౌరవం ఉంటుందని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు. నగర వైసిపినాయకులు హైదర్ ఆలీ జన్మదిన వేడుకలు గురువారం స్తానిక సంగడిగుంటలో ఘనంగాజరిగాయి. ఈసందర్భంగా స్థానిక బ్రహ్మానందరెడ్డి స్టేడియంనుంచి సంగడి గుంట వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సభలోఅప్పిరెడ్డి మాట్లాడుతూ సిఎంజగన్ గత 50ఏళ్లలో అమలు చేయని ఎన్నో సంక్షేమ పథకాలను అన్ని తరగతుల ప్రజల కోసం అమలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే మద్దాలి గిరి మాట్లాడుతూ గత నాలుగేళ్లలో రూ.2.40 లక్షల కోట్లను డిబిటిద్వారా పేదల ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ నూరి ఫాతిమా, జి డి సి సి బి. చైర్మన్ రాత్తంశెట్టి రాము, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, తదితరులుపాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయం మార్పు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వెనుక ఉన్న విద్యుత్ కార్యాలయాన్ని స్థానిక నవభారత్ కాలనీ ఒకట లైను నూతన బిల్డింగ్‌లోకి మార్చినట్టు విద్యుత్ శాఖ డిఈ శ్రీనివాసబాబు తెలిపారు.ఇక మీదట 1,2,57 డివిజన్లకు చెందిన వినియోగదారులు తమ కార్యకలాపాలను,పనులను ఈకార్యాలయం ద్వారా చేసుకోవచ్చునని తెలిపారు. సీతారామ నగర్, అంబేద్కర్ నగర్, అరుంధతీ నగర్, మంగళ్ దాస్ నగర్, రాజగోపాల్ నగర్, బిఆర్‌టి నగర్, మద్దిరాల కాలనీ, షాప్ ఎంప్లాయిస్ కాలనీ, ఆర్ టిసి కాలనీ, ఎన్‌టిఆర్‌నగర్, ఇజ్రాయిల్‌పేట, గాంధీ నగర్, రాహూల్ గాంధీ నగర్, జియావుద్దీన్ నగర్ , నంది వెలుగు రోడ్, నవభారత కాలనీ, రాఘవ నగర్ తదితర ప్రాంతాలకు సేవలు అందించనున్నట్టు తెలిపారు. కార్యాలయం ఫోన్ నెంబరు 0863-2227712గా తెలిపారు.

రైస్ ట్రేడర్స్‌ను సందర్శించిన తహశీల్దార్

ప్రజాశక్తి - చేబ్రోలు

మండల ప్రధాన కేంద్రంలో వెంకటేశ్వర రైస్ ట్రేడర్స్ , మణికంఠ రైస్ ట్రేడర్స్ రైస్ మిల్లును గురువారం తహశీల్దార్ కె.వి. గోపాలకృష్ణ. సందర్శించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రైస్ మిల్ రికార్డులు పరిశీలించినట్లు చెప్పారు.. రైస్ మిల్ సిఎంఆర్ కెపాసిటీ అనుగుణముగా వరి ధాన్యాన్ని సేకరించాలని, వరి ధాన్య సేకరణ, మిల్లు సి ఎం ఆర్ కెపాసిటీ ఆధారంగా మిషనరీలు వుండాలని , యజమానులు మిల్లు నిర్వహణ సమయము అంశాలను తదితర అం శాలను పరిశీలించినట్లు చెప్పారు. సీఎంఆర్ ఆన్లైన్ అప్ లో నమోదు చేసిన ప్రకారం సక్రమంగా నిర్వహించాలని యజమాన్యానికి ఆదేశాలిచ్చానన్నారు.. సివిల్ సప్లైస్ డిటి భువనేశ్వరి వీఆర్వోలు పాల్గొన్నారు.



మండల పరిషత్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపి, ఎమ్మెల్యే, ఎంపిపి

'వరికపూడిశెల' పనులు త్వరలో ప్రారంభిస్తాం

ప్రజాశక్తి-ఈపూరు

పల్నాడు జిల్లా ప్రజల చిరకాల ప్రాజెక్టు వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణపు పనులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా త్వరలో ప్రారంభిస్తామని నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మండలంలోని ఇనిమెళ్ళ, బొమ్మరాజుపల్లి గ్రామాల్ల నూతన సచివాలయం,రైతు భరోసా కేంద్రం,ఆరోగ్య కేంద్రాలను ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు తో కలిసి ఎంపి గురు వారం ప్రారంభించారు. ఇనిమెల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపి, ఎమ్మెల్యే సందర్శించారు. లో ఓల్టేజీ సమస్యతో ఆర్ఓ ప్లాంట్ పనిచేయడం లేదని విద్యార్థులు బోరు నీరే తాగుతున్నారని,వ్యాయామ ఉపాధ్యాయులు లేక పిల్లలు ఆటలకు దూరంగా ఉన్నారని ఉపాధ్యాయులు వారి దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలల సమస్యలను పరిష్కరిస్తానని ఎంపి హామీ ఇచ్చారు. మెరుగైన ఫలితాల కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రం ఈపూరులో ఎంపీ, జిల్లా పరిషత్, మండల పరిషత్ నిధులు రూ. 80 లక్షలతో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ కార్యాలయ భవనాన్ని ఎంపిపి ఈదర రాధిక చేతుల మీదుగా ఎంపీ,ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పిటిసి తుర్లపాటి చౌడయ్య, ఎంపీ డీవో ఏవి రంగనాయకులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చుండూరు వెంకటేశ్వర్లు, ఏవో రామా ఉద్యాన శాఖ అధికారి నవీన్ కుమార్, వైసీపీ మండల కన్వీనర్ కోపల దేవరాజ్,వైసీపీ నాయకులు శాఖమూరి బుచ్చయ్య, వెంకట హనుమయ్య పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికుల పోరాటానికి మద్దతివ్వండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మంత్రి అంబటి రాంబాబు వద్దకు భవన నిర్మాణ కార్మికుల సామూహిక రాయబార కార్యక్రమా చేపట్టనున్నట్లు పల్నాడు భావన ఇతర నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జిల్లా అధ్యక్షులు తెలిపారు.ఈ మేరకు తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికై జరిగే పోరాటానికి అన్ని రాజకీయ పార్టీల వారు మద్దతు తెలపాలని ఆయన కోరారు. అందులో భాగంగానే శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజు పాల్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని ఇతర పథకాలకు మళ్లించడం సరికాదని అన్నారు. సంక్షేమ బోర్డును తిరిగి పునరుద్ధరించాలని, సంక్షేమ బోర్డు నిధులను భవనిర్మాణ కార్మికుల సంక్షేమానికే ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.వేదాద్రి. జి.పాల్ రాజు,మూర్తి, టి.రామకృష్ణ, కోట ఆనంద్,భవన నిర్మాణ కార్మికులు దర్శి నాగేశ్వరరావు, సాల్మన్ రాజు, కోట ఆంజనేయులు, షేక్ సైదులు,కొండలు, తేళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'సమరభేరి'కి ప్రజలు పెద్దఎత్తున రావాలి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ప్రజలపై పెరుగుతున్న భారాలకు వ్యతిరేకంగా నిర్వహించే సమరభేరి కార్యక్రమంలో ప్రజల పెద్ద ఎత్తున పాల్గొనాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి సభ్యులు ఏపూరి గోపాలరావు అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలోని కన్నెగంటి హనుమంతు భవనంలో గురువారం నిర్వహించిన పార్టీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్ల కాలంల ఇంటి పనులు, చెత్త పనులు,నీటి పనులు రకరకాల పన్నులతో మరియు పెట్రోల్, డీజిల్, బస్సు చార్జీలు, కరెంటు చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు, వంట గ్యాస్ ధరలు విపరీతంగా , పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నాయని అన్నారు. దీనిని నిరసిస్తూ పోరాటాలు చేస్తున్న ప్రజలపై ప్రభుత్వం నిర్బంధకాండ ప్రయోగిస్తోందని విమర్శించారు. రాబోయే కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలోని వార్డుల్లో, ప్రతి గ్రామంలో ఈ నెల 1వ తేదీ నుండి 7 వరకు ప్రచార కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి.సుబ్బయ్య, ఎం.నాగేశ్వరరావు, జి.కోటేశ్వరరావు, డి.వెంకటేశ్వర్లు, జగన్నాథం, సుందర్రావు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలో రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతుండటాన్ని నిరసిసూ సెప్టెంబర్ 4 వరకు మండల పరిధిలో వివిధ రకాల నిరసనలు చేపట్ట నున్నట్లు మండల సిపిఎం కార్యదర్శి బి.సూరిబాబు చెప్పారు. గురువారం పంచాయతి ఈవో నాగరాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ ద్వారా పేదలకు సబ్సిడీలు అందించే కందిపప్పు, నూనె, ఇతర సరఫరాలు పునరుద్ధరించాలని కోరారు. స్మార్ట్ మీటర్ల వల్ల బిల్లు అధికంగా వస్తోందని, విద్యుత్ చార్జీలు తగ్గించి, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరారు. పనులు లేక వ్యవసాయ కూలీలు, కార్మికులు, ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. చెత్త పన్నులు రద్దు చేసి, ఆస్తి పన్నును ఉపసంహరించుకోవాలని కోరారు. మోద్దీన్ వలి, రఫీ,నవీన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలను మోపుతూ దేశాన్ని మతోన్మాదం వైపు నడిపిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందదని సిపిఎం మాచర్ల డివిజన్ నాయకులు బండ్ల మహేష్ అన్నారు. దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా సమరభేరి కార్యక్రమాన్ని స్థానిక సిపిఎం శాఖ 12,13 వార్డులలో నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సాధించుకున్న హక్కులు పోతున్నాయని ప్రజల సంఘటిత మై పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సురేష్, మహేష్, వెంకటరత్నం, శోభన్ కుమార్ పాల్గొన్నారు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

సిపిఎం ఆధ్వర్యంలో సమరభేరి నిరసన కార్యక్రమాలు జరుగుతాయని సిపిఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక పండరీపురంలోని పార్టీ కార్యాలయంలో దీనికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. స్థానికంగా 12,17 వ వార్డులలో కరపత్రాలు పంపిణీ, సంతకాల సేకరణ కార్యక్రమం శుక్రవారం జరుగుతుందని చెప్పారు. అదే రోజు సాయంత్రం సచివాలయంలో వినతిపత్రం ఇస్తామని, శనివారం నిరుద్యోగ సమస్యపై నిరుద్యోగులతో సదస్సు నిర్వహిస్తామని అన్నారు. ఈమ కార్యక్రమాల్లో ఆయా వార్డుల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అదే విధంగా మూడు రోజు కు ప్రచారం జరుగుతోందని, నాలుగో తేదీన తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎం.విల్సన్, సాతులూరి బాబు, ఎస్. లూతర్, పి.భారతి, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని మాదలలో కరపత్రాల పంపిణీ, సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గుంటుపల్లి బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ మీద ధరలు పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతున్నారని విద్యుత్ చార్జీల ఈ కాలంలోనే ఏడుసార్లు పెంచారని విమర్శించారు. ఆందోళనలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జి.జాలయ్య, పఠాన్ సైదాఖాన్, కె.నాగేశ్వరరావు, ఐ.సత్యనారాయణ రెడ్డి, టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు



పిడుగురాళ్లలో సమావేశంలో మాట్లాడుతున్న ఏపూరి గోపాలరావు



చిలకలూరిపేటలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న పేరుబోయిన వెంకటేశ్వర్లు తదితరులు

చిలకలూరిపేట మున్సిపల్ సమావేశంలో

నిరసనలు, వ్యక్తిగత దూషణలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన మునిసిపల్ కౌన్సిల్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ సభ్యుడు నల్లకండువాలలతో హాజరయ్యారు. ముందుగా ఎజెండాలోని అంశాలను చదివి వినిపిస్తూ ఉండగా తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ కొత్త కుమారి మాట్లాడుతూ ఎజెండాలోని అంశాలు చదివి వినిపించడం తప్ప చర్చ ఎక్కడ జరుగుఒందని ప్రశ్నించారు. ప్రతి అంశం పై చదివిన వెంటనే చర్చ జరగాల న్నారు. దీనిపై వైసిపి సభ్యులకు, టిడిపి సభ్యులకు వాదోప వాదాలు జరిగాయి. అనంతరం టిడిపి సభ్యులందరూ చైర్మన్ పోడియం ఎదుట, కింద కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్ గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తాము అడుగుతున్న ప్రశ్నలకు చైర్మ న్ లేదా కమిషనర్ సమాధానం చెప్పాలని అన్నారు. వైసిపి సభ్యులు సమాధానాలు ఇవ్వకపోగా తిరిగి తమను ప్రశ్నించడం ఏంటని అన్నారు. ఈ సందర్భంగా వైసిపి కౌన్సిలర్ కోట నాయక్ మాట్లాడుతూ ఎజెండాలోని అంశాలు మొత్తం చదివిన తర్వాత చర్చ జరపాలని చైర్మన్ కు తెలిపారు. చైర్మన్ మాట్లాడుతూ ఎజెండాలను అంశాలు ముందుకు మొత్తం చదివిన తర్వాత ప్రతి అంశంపై చర్చిద్దామని చెప్పారు. సమావేశం ప్రారంభమైన కొంచెం సేపటికే టిడిపి, వైసిపి కౌన్సిల్ సభ్యుల మధ్య వాదోపవాదాలు, చర్చలు జరుగుతున్న సమయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వర్లు, టిడిపి సభ్యులపై తీవ్ర పదజాలం ఉపయగిస్తూ విమర్శలు చేశారు.అనంతరం టిడిపి సభ్యులు మాట్లాడుతూ 32వ వార్డులోని పలు పనులను ముక్కులు ముక్కలుగా చేసి ఇలా ఎజెండాలో రూపంలో పొందుపరచటం ఏంటని ప్రశ్నించారు. దీనిపై మునిసిపల్ కమిషనర్ గోవిందరావు వివరణ ఇచ్చారు. ఎజెండా లోని అంశాలు చదివిన తర్వాత 11వ వార్డు వైసిపి కౌన్సిలర్ మాధవి రెడ్డి మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు కాని వాళ్ళు ఎందుకు కూర్చున్నారని చైర్మన్ ను నిలదీశారు. దీంతో, సంబంధం లేని వ్యక్తులు బ్యాక్ డోర్ నుంచి వెళ్ళిపోయారు. దీనిపై స్పందించిన చైర్మన్ తదుపరి సమావేశాలలో సభ్యులు కాని వాళ్ళు లోనికి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు సూచించారు.

కోతులు, కుక్కల నుండి కాపాడండి

11వ వార్డులో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉందని చైర్మన్ కి చెప్పారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వచ్చే ఆదివారం లోపు వాటన్నిటిని పట్టిస్తామని ,వార్డు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు. ఈ మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావుకు ఆదేశాలు ఇచ్చారు.

టిడిపి కౌన్సిలర్ సభ్యులు మాట్లాడుతూ మున్సిపాలిటీ మొత్తం అవినీతిమయమైందని, అన్ని డిపార్టుమెంట్లు అవినీతిలో మునిగిపోయాయని ఆరోపించారు. అది . కారులు ఒక్క మెప్మా డిపార్టుమెంట్లో ఆర్పీలు, ప్రజలకు లోన్లు ఇస్తే వారి నుండి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఒక్కొక్క ఆర్పి ఒక సంతకం పెట్టడానికి రూ.300 తీసుకుంటున్నారని, లక్ష రూపాయలు లోన్ ఇప్పిస్తే రూ.1000 నుండి రూ.2000 వరకు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారని ఆరపించారు. దీనిపై చైర్మన్ మాట్లాడుతూ దీనిపై ఎంక్వయిరీ వేసి తగు చర్యలు తీసు కుంటామని చెప్పారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఈ విషయంపై మెప్మా విభాగంలో ఇన్వెస్టిగేషన్ చేసి అన్ని డాక్యుమెం ట్లు పరిశీలించి తప్పు జరిగితే వారిపై చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. మున్సిపల్‌కు సంబంధించిన స్క్రాప్ లో కూడా అవినీతి కుంభ కోణం జరుగు తోందన్న గంగా శ్రీనివాసరావు వ్యాఖ్యలపై మున్సిపల్ కమిషనర్ వివరణ ఇచ్చారు. చైర్మన్ మాట్లాడుతూ ప్రతినెల 2,3వ తేదీల్లో షాపుల దగ్గర నుంచి వచ్చిన డబ్బులను కలెక్ట్ చేసి వాటిలో 18 శాతం డబ్బులను జిఎస్టి రూపంలో మేము సెంట్రల్ గవర్నమెంట్ ఒక అఫీషియల్ లెటర్ ద్వారా జీఎస్టీ పే చేస్తామని ప్రతినెల అలాగే జులై నెలలో 13 లక్షల రావాల్సి ఉండగా 11 లక్షల వచ్చిందని దీనిపై మేము ఆరా తీస్తే కొంతమేర డబ్బులు మిస్ అయిందని తెలిసిందని నాలుగు ఐదవ తేదీల్లో ఆ అమ్మాయి వెళ్ళిపోయిందని జులై రెండు మూడో తేదీల్లో 2,29,650 రూపాయలు ఆ అమ్మాయి మిస్ చేసిం దన్నారు. ఆమె దగ్గర నుండి మొత్తం అమౌంట్ రికవరీ చేస్తామన్నారు.





త్వరలో స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటి

ఈ మున్సిపాలిటీ లో 1,40,000 జనాభా ఉన్నారని, త్వరలో ఇది స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటి అవుతుందన్నారు. ఈ మునిసిపాలిటి వచ్చే ఏడాదికి 60 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని అన్నారు. మున్సిపాలిటిలోని అన్ని విభాగాల్లోనూ స్కాం జరిగిందని అధికారులపై అభియోగం చేయడం మంచిది కాదని కమిషనర్ సిహెచ్ గోవిందరావు అన్నారు.

ప్రజాశక్తి
గుంటూరు
5
శుక్రవారం 1 సెప్టెంబర్ 2023







భారాలపై పోరాటాల్లో కలిసి రండి

ప్రజాశక్తి - పెదకాకాని

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించకుంటే ఆందోళనకు పూనుకుంటామని ప్రభుత్వాన్ని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు హెచ్చరించారు. గురువారం పెదకాకాని మండలం స్వర్ణపురి కాలనీలో విద్యుత్ బిల్లులను పరిశీలించి అనంతరం సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ అద్యక్షతన సమావేశం నిర్వహించారు. రామారావు మాట్లాడుతూ సర్దుబాటు ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు పేరుతో విద్యుత్ బిల్లులు పెంచారని దీనికి తోడు నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు ఆకాశన్నంటుతున్నాయని విమర్శించారు. మరోవైపు పేదలకు చేతినిండా పనిలేక ఆదాయాలు పెరగక దుర్భర జీవితాలు గడుపుతున్నారన్నారు. నిరుద్యోగం పెరుగుతోందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని, సిపిఎం పోరాటాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. శివాజీ మాట్లాడుతూ పెదకాకాని మండలంలోని సుందరయ్య నగర్, స్వర్ణపురి కాలనీ, ఎన్‌టిఆర్. కాలనీ, వడ్డెర కాలనీ తదితర కాలనీల్లో 20 ఏళ్లుగా పేదలు ప్రభుత్వ భూముల్లో ఇళ్ళు వేసుకుని నివాసముంటున్నారని తెలిపారు. వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ సమస్యలపై ఈ నెల 4న పెదకాకాని మండల కేంద్రంలో నిర్వహించే ధర్నాకు ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు యాకోబ్, రామచంద్రరావు, రామారావు, ఎస్.కె.ఆషా పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సమరభేరి ప్రచారాన్ని దుగ్గిరాల మండలంలోని ఈమని గ్రామంలో గురువారం నిర్వహించారు. తొలుత తొలుత మండల కేంద్రమైన దుగ్గిరాలలో కరపత్రాలు ఆవిష్కరించి అనంతరం ఈమనిలో ప్రచారం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయని, పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెంచారని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినా నిరుద్యోగ సమస్యల పరిష్కారం చేయలేదని, ఈ తొమ్మిదేళ్లలో 7 శాతం నిరుద్యోగులు పెరిగారని తెలిపారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటుపరం చేస్తూ కార్మికులు ఉపాధి లేకుండా చేశారన్నారు. వ్యవసాయ కార్మికులకు పనులు లేని రోజుల్లో ఉపయోగకరంగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని సైతం నిధులు తగ్గించి ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని, మరోవైపు గ్రామాల్లో విపరీతంగా విద్యుత్ కోతలు విధిస్తోందని విమర్శించారు. ఈ అంశాలపై నాలుగో తేదీన మండల కార్యాలయం వద్ద జరిగే ధర్నాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జె.బాలరాజు, నాయకులు వై.బ్రహ్మేశ్వరరావు, కె.కోటయ్య, బాబురావు పాల్గొన్నారు.







ప్రజాశక్తి - మంగళగిరి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమరభేరి ప్రచారం గురువారం రత్నాల చెరువులోని సింహాద్రి శివారెడ్డి భవనం వద్ద ప్రారంభమైంది. అక్కడ నుండి రత్నాల చెరువు, పాత మంగళగిరి, టిప్పర్ల బజార్, భార్గవ్‌పేట తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య, సీనియర్ నాయకులు పి.బాలకృష్ణ, పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, నాయకులు బి.స్వామినాథ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

పెనుమాకలో కరపత్రాలను పంపిణీ చేశారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్‌కె పీరూసాహెబ్, పి.సత్యనారాయణ, కె.వెంకటేశ్వరరావు, ఎస్‌కె బాజీ, షార్జహాన్, కోటేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, ఎస్‌కె మీరావలి, ఎస్‌కె రెహమాన్, కె.శివన్నారాయణ పాల్గొన్నారు. మస్టర్ పాయింట్ల వద్ద గ్రూపు సమావేశాల్లో సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వి.దుర్గారావు మాట్లాడారు. రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం మోడీ భజనలో తరించిపోతుందని విమర్శించారు. అధికారంలోకి రాగానే ధరలు తగ్గిస్తామని, విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీనిచ్చిన జగన్ నేడు ఇచ్చిన హామీలను గాలికొదిలేశారని ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని, ఉచిత విద్యుత్‌కు ఎగనామం పెడుతున్నారని విమర్శించారు. ఎన్‌టిఆర్ కాలనీలో కరపత్రాలు పంపిణీ చేశారు. సీతానగరం, బోటుయార్డు, ఎన్‌టిఆర్ కట్ట, సుందరయ్య ప్రెస్ కాలనీ ప్రాంతాల్లో సిపిఎం నాయకులు ప్రచారం నిర్వహించారు. ఉండవల్లి సెంటర్, నులకపేట తదితర ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులతో జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, నాయకులు ఎ.శౌరిబర్తులం, టి.బాబూరావు, కె.మేరి, వై.బర్నబస్, కె.రామకృష్ణ, వి.సామ్యేలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

వెంకటపాలెంలో ప్రచారం చేపట్టగా సిపిఎం రాజధాని డివిజన్ కమిటి కార్యదర్శి ఎం రవి మాట్లాడారు. నాగరాజు, నందాజీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

మండల కేంద్రమైన పెదనందిపాడులో ఆటో ప్రచారాన్ని సిపిఎం మండల కార్యదర్శి డి.రమేష్‌బాబు ప్రారంభించి మాట్లాడారు. కాకుమాను, పెదనందిపాడు మండలాల్లోని పలు గ్రామాల్లో ప్రచారం కొనసాగింది. శుక్రవారం సచివాలయాల వద్ద, 4న తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేస్తామని, ప్రజలు జయప్రదం చేయాలని రమేష్‌బాబు కోరారు. నాయకులు కె.శివనాగేశ్వరరావు, సిహెచ్.యానాదులు, ఎం.వెంకటేశ్వర్లు, డి.శ్రీనివాసరావు, కె.వెంకట శివరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలోని పలు పేటల్లో కరపత్రాలు పంపిణీ చేసి, ప్రచారం నిర్వహించారు. స్థానిక దేవాపురం, అశోక్ నగర్, కోబాల్డ్‌పేట ప్రాంతాల్లో ప్రచారం చేట్టారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.ముత్యాలరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న సచివాలయాల్లో వినతులు, విద్యుత్ బిల్లులు దగ్గం చేయటం, 4న తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు ఎ.కళ్యాణి, బి.అంజలి, సాంబశివరావు, ఎం.వెంకట నరసయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో ప్రచారం చేశారు. స్థానిక బస్టాండ్ వద్ద కరపత్రాల పంపిణీలో నాయకులు కె.పూర్ణచంద్రరావు మాట్లాడారు. సిహెచ్.భాస్కరరావు, కె.స్రవంతి, శ్రీహరిరెడ్డి, శివయ్య, ఈశ్వరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని మేడికొండూరు, తురకపాలెం గ్రామాల్లో కరపత్రాల పంపిణీ చేశారు. సిపిఎం నాయకులు బి.రామకృష్ణ మాట్లాడారు. 4వ తేదీన తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాకు ప్రజలు తరలిరావాలని కోరారు.

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలోని 24వ వార్డు శాంతినగర్‌లో ప్రచారం చేశారు. భవన నిర్మాణ కార్మికులతో సమావేశం నిర్వహించగా ఇసుక కొరతతో పనులు మందగించాయని, ఉపాధి కోల్పోతున్నామని, సంక్షేమ బోర్డుద్వారా కూడా పథకాలు లభించటంలేదని వారు నాయకుల దృష్టికి తెచ్చారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బాబుప్రసాద్ మాట్లాడుతూ దేశంలో అదాని, అంబానిలకు దేశ సంపదను దోచిపెట్టే విధానానికి ప్రభుత్వం స్వస్థి పలకాలని, సామాన్యుల్లో కొనుగోలు శక్తిని పెంచాలని కోరారు. కార్యక్రమంలో ఎన్.భవన్నారాయణ, కె.రవికుమార్, షేక్ హుస్సేన్‌వలి, పి.జోనేష్, టి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో సెంటర్‌లో సమరభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం స్థానికంగా ప్రచారం చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.లక్ష్మణరావు మాట్లాడారు. నాయకులు కె.ఆదినారాయణ, రాజు, శ్రీనివాసరావు, వెంకట్, ఎస్‌కె.బాబు పాల్గొన్నారు.









కాలనీ వాసులతో మాట్లాడుతున్న పాశం రామారావు

శ్రీ లక్ష్మీ దుర్గాశివ కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి - పెదకాకాని

మండలంలోని నంబూరు గ్రామ పరిధిలోని గిరిజనులు నివశించే శ్రీలక్ష్మీదుర్గాశివా కాలనీకి వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. కాలనీని సిపిఎం ప్రతినిధులు గురువారం సందర్శించి స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఏళ్ల తరబడి ఇక్కడే నివాసం ఉంటున్నా సరైన సదుపాయాల్లేవని, గతంలో ఎస్టీ కమిషన్ చైర్మన్ జోక్యంతో వీరికి ఆధార్ కార్డులు వచ్చాయని, విద్యుత్ కోసం స్తంభాలు వేసినా తీగలు మాత్రం వేయలేదని అన్నారు. దీనికోసం పంచాయతీ వారు డబ్బులు చెల్లించినా ఫలితం లేదన్నారు. వెంటనే విద్యుత్ అధికారలు జోక్యం చేసుకుని కరెంటు తీగలు వేయాలని, లేకుంటే ఆందోళనకు పూనుకుంటామని రామారావు హెచ్చరించారు. సిపిఎం మండల కార్యదర్శి ఎన్.శివాజి మాట్లాడుతూ వీరికి వెంటనే ఇళ్ల పట్టాలివ్వాలన్నారు. పక్కనే జగనన్న కాలనీ పేరుతో స్థలాలిచ్చినా ఎస్టీలను మాత్రం విస్మరించారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.



సుబ్రహ్మణ్యం, కృష్ణ కుమార్ ను సత్కరిస్తున్న వివిఐటి బృందం

వెంచర్ క్యాపిటల్ ఫండింగ్‌పై వివిఐటిలో సదస్సు

ప్రజాశక్తి తెనాలి

యువత వినూత్న ఆవిష్కరణలపై దృష్టి సారించాలని కుమార్ పంప్స్ అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త కొత్త సుబ్రహ్మణ్యం అన్నారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నంబూరులో 'ఎంజల్ ఇన్వెస్ట్మెంట్ అండ్ వెంచర్ క్యాపిటల్ ఫండింగ్'పై గురువారం సదస్సు నిర్వహించారు. కళాశాల ఇన్నోవేషన్ కౌన్సిల్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో కొత్త సుబ్రమణ్యం, కుమార్ పంప్స్ మేనేజింగ్ డైరెక్టర్ కొత్త కృష్ణ కుమార్ ప్రముఖ వక్తలుగా పాల్గొన్నారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నూతన ఆవిష్కరణల వైపు విద్యార్థులు దృష్టి సారిస్తే,మూలధనానికి బ్యాంకులు సహకరిస్తున్నాయన్నారు. కృషి, పట్టుదల, అంకితభావం, లక్ష్యంపై గురి ఉంటే కచ్చితంగా సఫలీకృతులు అవుతారన్నారు. విద్యార్థి దశలోనే భవిష్యత్తుపై ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. తమతో పాటు పదిమందికి ఉపాధి కల్పించే దిశగా విద్యార్థుల ఆలోచనలు ఉండాలన్నారు. దీనికి క్రమశిక్షణతో కూడిన విద్య, అధ్యాపకులు, తల్లిదండ్రులపై గౌరవం ముఖ్యమన్నారు. పారిశ్రామిక రంగం వైపు యువత ఆసక్తి కనబరచాలని దానిలో రాణించేందుకు పాటించాల్సిన విధివిధానాలను కొత్త కృష్ణకుమార్ వివరించారు. ఈ సందర్భంగా వక్తలు ఇరువురిని వివిఐటి యాజమాన్యం సత్కరించింది. సదస్సులో ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, అకడమిక్ డీన్ డాక్టర్ కె.పగిరిబాబు, డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ ఎన్.కుమారస్వామి పాల్గొన్నారు.

రిజిస్ట్రార్ కార్యాలయం వెలవెల

రెండో రోజు కొనసాగిన దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్

ప్రజాశక్తి-క్రోసూరు

దస్తావేజు లేఖర్లు రెండో రోజు కూడా పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించడం వల్ల కక్షిదారులు లేక రిజిస్ట్రార్ కార్యాలయం వెలవెల పోయింది. రెండో రోజు పెన్ డౌన్ సందర్భంగా బద్దిగం రంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న కార్డు ప్రైమ్ 2.0 విధానం వల్ల కక్షిదారులు ఇబ్బంది పడ తారని, గత నలభై ఏళ్ల నుంచి డాక్యుమెంట్ రైటర్ గా రిజిస్ట్రార్ ఆఫీస్ కి వచ్చే కక్షిదారులకు సేవలు అందిస్తున్నామని, ఎంతోమంది డాక్యుమెంట్ రైటర్ గా సేవలందిస్తు, జీవనోపాధి పొందుతున్న దస్తావేజు లేఖర్లు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని, ఎంతో మంది నిరుద్యోగ సమస్య మార తారని, ప్రభుత్వము తక్షణమే పాత విధా నాన్ని కొన సాగించాలని కోరారు. కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు పాల్గొన్నారు. మూసి ఉన్న డాక్యుమెంట్ రైటర్ల ఆఫీసులు. క్రోసూరు సబ్ రిజిస్టర్ ఆఫీస్ నమ్ముకుని దాదాపు ప్రత్యక్షంగా, పరోక్షంగా 200 మంది జీవనోపాధి పొందు తున్నారని ఆయన తెలిపారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి దస్తావేజు లేఖరులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజు కొనసాగాయి. ఈ మేరకు గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు దస్తావేజులేఖల దీక్ష శిబిరాన్ని సందర్శించి వారి పోరాటానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్లైన్ విధానం వలన రిజిస్ట్రేషన్ ఆస్తులకు భద్రత ఉండదని, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది దస్తావేజు లేఖరుల కుటుంబాలు రోడ్డున పడవలసిన వస్తుందని ఆయన మాట్లాడారు. రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి, జ్ఞాన్ రాజ్ పాల్, సత్తెనపల్లి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాదంశెట్టి వేదాద్రి, తుమ్మలగుంట రామకష్ణ, కోట ఆనంద్, సిద్దెల మోహన్ రావు, జెట్టి శేఖర్ మొదలగు వారు సందర్శించారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

అధికార వైసిపి మినహా వివిధ రాజకీయ పార్టీలవారు ఈ సమ్మె కార్యక్రమంలో పాల్గొని వారికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 లక్షల మంది స్టాంపు వెండర్లు,రైటర్లు ఉన్నారని ప్రభుత్వం తీసుకొచ్చిన క్రొత్త 2.0 రిజిస్ట్రేషన్ విధానం వల్ల అన్ని కుటుంబాల వారికి అన్యాయం జరుగుతోందని తక్షణమే ఈ పద్దతిని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎం.రాధాకృష్ణ, తెలుగుదేశం పార్టీ తరపున మల్లిబాబు,సిపిఐ పార్టీ తర్పున నాగబైరు సుబ్బాయ్యమ్మ, సీమాంధ్ర రాష్ట్ర శ్రేయస్సు సమితి అధ్యక్షులు అల్లాబక్షు, దర్యావలీ లతో పాటుగా ప్రముఖ పార్టీ నాయకులు పాల్గొని ప్రసంగించి వారి పూర్తి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ తరపున పేరూరి రామారావు,నాయుడు శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు,సిపిఎం తరపున ఎం. విల్సన్ పాల్గొన్నారు.



ప్రతిరైతూ అభివృద్ధి చెందాలి

అభివృద్ధి పథకాలపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

2023 రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, నాబార్డు ద్వారా అమలవుతున్న అభివృద్ధి పథకాలపై పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ గురువారం సమీక్షించారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో వాటర్ షెడ్ పథకాలు, మా తోట గిరిజన అభివృద్ధి పథకం, ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాలు, పొదుపు గ్రూపు మహిళలకు, యువతకు శిక్షణ తదితరాలపై చర్చించారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ముందుకెళ్లాలని ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని, మార్కెటింగ్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని రైతు ఉత్పత్తిదాల సంఘాల్లోని ప్రతి రైతు అభివృద్ధి చెందాలని అందుకు అవసరమైన సహకారం ప్రభ్వ శాఖలు అందించాలని వివిధ శాఖల ప్రభుత్వ అధికారులకు సూచించారు. సి సి ఆర్ సి కార్డులు రైతులకు అందించే దానిలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు చొరవ



తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా నాబార్డు ద్వారా అమలు జరుగుతున్నటువంటి వాటర్షెడ్ పథకం మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాల కు సంబంధించి మండల స్థాయిలో పథకాల అమలు చేసే సంస్థల ప్రతినిధులు మరియు ప్రభుత్వ శాఖల అధికారులతో కలిపి ప్రతినెల రెండవ మంగళవారం సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వారు వివిధ రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులతోటి మాట్లాడుతూ వారు చేస్తున్నటువంటి కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు.

ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు వ్యాఖ్యలు తగదు

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. గురువారం శివయ్య భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఎన్ఎస్పి కాలనీలో 30వ తేదీన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణని, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావుని మారుతి వరప్రసాద్ లను ఆయనెవరు ఈయనెవరు మసీదు మాన్యం అమ్ముకోవడానికి అనే తప్పుడు మాటలు గత విలేకరుల సమా వేశాల్లో అనేకసార్లు మాట్లాడడం సిగ్గుచేటైన విషయం అన్నారు. కమ్యూనిస్టులు ఎక్కడైనా భూములు పేదలకు పంచారు తప్ప అమ్ముకోలేదని అన్నారు. సమావేశంలో సిపిఐ నాయకులు మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు సిపిఐ పట్టణ కార్యదర్శి జిల్లా రైతు సంఘం నాయకులు ఉలవలపూడి రాము తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ పరిశీలన

ప్రజాశక్తి -అమరావతి

మండల పరిధిలోని ధరణికోట గ్రామంలో డి ఎం ఎఫ్ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న ముస్లిం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను గురువారం పెద్దకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. నిర్మాణం పనుల ప్రక్రియ వేగవంతం చేయాలని శంకరరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శేషగిరిరావుకు ఇన్ ఏషియా 2023 అవార్డు



ప్రజాశక్తి - అమరావతి

అమరావతి మండల ధరణికోట గ్రామవాసి వట్టికుంట. శేషగిరిరావుకు ఏబీఈఏఎం కన్సల్టింగ్ సంస్థలో డైరెక్టర్ గా పనిచేస్తూ ఇన్ ఏషియా 2023 అవార్డు దక్కించుకున్న శేషగిరిరావుకు పలువురు అభినందనలు తెలిపారు. ఆసియా ఖండంలోనే మొదటి పదిమందిలో ఒకరిగా చోటుచేసుకున్న శేషగిరిరావు ధరణికోట గ్రామానికి చెందిన వ్యక్తి అని ఆయన బాల్యం నుండే మంచి ప్రతిభ కనబరిచి కష్టపడి అంచలంచలుగా ఎదిగి సింగపూర్ లోని ఏబీఎన్ కన్సల్టింగ్ సంస్థలో డైరెక్టర్‌గా ఖ్యాతిని సంపాదించి దేశ విదేశాల్లో పేరు తెచ్చుకున్నారని వారి అభిమానులు తెలిపారు.

వట్టికుంట చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టి బడుగు బలహీన వర్గాలకు గుడులకు బడులకు సహాయం చేస్తూ మనసున్న మారాజుగా ఎదిగారని స్థానిక ప్రజలు తెలిపారు వారికి గౌరవప్రదమైన అవార్డు రావటంపై పలువురు హర్షం వ్యకం చేశారు.



సాగర్ పిటిజి పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-విజయపురిసౌత్

నాగార్జునసాగర్ విజయపురిసౌత్ పిటిజి పాఠ శాలను శ్రీశైలం ఐటీడీఏ పీవో రవీంద్రారెడ్డి గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలో పిల్లలకి అందుతున్న భోజన సదుపా యాలను ప్రిన్సిపల్ జాన్సన్ ను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ తరగతి గదుల్లోకి దోమలు రాకుండా మెస్ లు ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్, సిబ్బందికి సూచించారు. పాఠశాల ఆవరణాన్ని పరిశీలించి అపరిశుభ్రత లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే అకాడమిక్ ఇంప్రూవ్మెంట్ ఉండేలా ప్రణాళికలు రూపొందించి ప్రిన్సిపల్ తో సహా ఉపాధ్యాయులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. మరలా మరొకసారి పాఠశాలను తనిఖీ చేస్తానని, ఈసారి తనిఖీలలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్న, పిల్లలకు వసతులు లేకపోయినా సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆయనవెంట కన్వీనర్ ప్రిన్సిపల్ ఎస్.మోహన్ (రెంటచింతల) ఉన్నారు.



ఖాదర్ వలీ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-విజయపురిసౌత్

నాగార్జునసాగర్ విజయపురిసౌత్ పి టి జి స్కూల్లో హిందీ అధ్యాపకునిగా పనిచేస్తున్న ఖాదర్ వలీ పదవి విరమణ కార్యక్రమం గురువారం స్థానిక పి టి జి స్కూల్లో జరిగింది. ఈ సందర్భంగా కన్వీనర్ ప్రిన్సిపల్ ఎస్ మోహన్ (రెంటచింతల), ప్రిన్సిపల్ గుమ్మడి వీరయ్య (నరసరావుపేట) మాట్లాడుతూ హిందీ మాస్టా రుగా ఖాదర్ వలీ సేవలు మరువలేనివని, క్రమశిక్షణ అంకిత భావంతో విద్యారంగంలో అత్యుత్తమ సేవ లందించి విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర ప్రత్యేకం అని అన్నారు. ఈ సందర్భంగా ఖాదరవలి దంపతులను పాఠశాల సిబ్బంది ఘనంగా సత్క రించారు. కార్యక్రమంలో టిటిజి ప్రిన్సిపాల్ జాన్సన్, పాల్గొన్నారు.



పిడుగురాళ్ల చెరువు అభివృద్ధికి రూ.11 కోట్లు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని చెరువును అభివృద్ధి చేసేందుకు గాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రూ.11 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని గుర జాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి అన్నారు గురు వారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. అజెండాలోని అంశాలను కౌన్సిల్ సభ్యులకు చదివి వినిపించారు అజెండాలోని అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 120 పట్టణాలలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణం పిడుగురాళ్ల అని కోట్ల రూపాయల నిధులతో పట్టణాన్ని అభివద్ధి చేస్తున్నామని తెలిపారు. పట్టణంలోని చెరువు నందు వాకింగ్ ట్రాక్,పార్కు ఏర్పాటు చేయబోతున్నామని త్వరలోనే టెండర్లు ఏర్పాటు చేసి నిర్మాణాలు చేపట్టనున్నట్లు చెప్పారు. .గతంలో చెరువు భూమి ఎంతో ఉండేదని కాలక్రమేణా ఆక్రమించుకుంటూ పోతున్నారని, అందుకే వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చెరువు భూమి ఆక్రమణలు దొరక్కుండా ప్రహరీ గోడలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రస్తుతం పిడుగురాళ్లలో కొద్దిపాటి భూగర్భ జల సమస్య ఉందని భవిష్యత్తులో ఈ సమస్య మరింత జటిలం కాకుండా ఉండేందుకు చెరువును బాగు చేసుకోవాలని అన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు,వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి,జయాలుద్దీన్,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు,కో ఆప్షన్ నెంబర్లు,సచివాలయ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మరుగుదొడ్ల తొలగింపు నిర్ణయం సబబు కాదు

ప్రజాశక్తి - దాచేపల్లి

దాచేపల్లి మండలంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.. కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ అధ్యక్షతన వహించారు.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అందరూ అందరూ పాల్గొని వారికి ఉన్నటువంటి సమస్యలను తెలియజేశారు. 14 వ వార్డు కౌన్సిలర్ షరీఫ్ మాట్లాడుతూ ఆర్ అండ్ బి బంగ్లా సెంటర్లో ఉన్న సామాజిక మరుగుదొడ్ల తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ అంశం మహిళల గౌరవానికి సంబంధించిందని అన్నారు. నిత్యం రద్దీగా ఉండి ఏరియాలో బస్టాప్, కాలేజీలు, స్కూలు, వేరే ప్రాంతాల నుండి వచ్చేవారు మరుగు దొడ్లు లేక ఇబ్బంది పడుతుంటే, ఉన్న సామాజిక మరుగుదొడ్లను తొలగించాలన్న నిర్ణయం సబబు కాదని కౌన్సిలర్ షరీఫ్ అన్నారు. ఈ నిర్ణయాన్ని సవరిం చాలని చైర్మన్ కుప్పల సుబ్బమ్మ సాంబయ్యకు విజ్ఞప్తు చేశారు.

సాహితీ వేత్తలకు సత్కారం

ప్రజాశక్తి-నాదెండ్ల

మండలం గణపవరంలోని అచల దాసు నాయన మఠం లో తెలుగు భాష దినోత్సవం సందర్భంగా గురు వారం సాహితీవేత్తలను సత్కరించారు. సాహితీ విమర్శకులు డా.పివి సుబ్బారావు, చెన్నై కి చెందిన డా.బెల్లంకొండ నాగేశ్వరావు, బాల సాహితీవేత్త దార్ల బుజ్జిబాబు సత్కరించబడిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా మఠాధిపతి కటారు దాసునాయన మాట్లాడారు.

కలెక్టరేట్ ఎదుట దస్తావేజు లేఖరుల నిరసన




ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వం నూతనంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రవేశపెట్టిన కార్డ్ ప్రైమ్ 2.0 విధానం ఉపసంహరించుకోవాలని కోరుతూ దస్తావేజు లేఖరులు చేపట్టిన ఆందోళన రెండో రోజూ కొనసాగింది. గురువారం సబ్ రిజిస్ట్రార్‌కు, జిల్లా రిజిస్ట్రార్‌కు, అనంతరం జెడ్పీ ప్రాంగణంలోని రిజిస్ట్రేషన్ శాఖ డిఐజికి దస్తావేజు లేఖరులు వినతిపత్రం అందజేశారు. తొలుత కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. గుంటూరు జిల్లా ఆర్ఒ దస్తావేజు లేఖరుల అధ్యక్షులు ఆళ్ల రామిరెడ్డి, సంఘం గౌరవాధ్యక్షులు మునగాల రవి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రైమ్ 2.0 విధానం లోపభూయిష్టంగా, ప్రజలను అవస్థలకు గురి చసే విధంగా ఉందని అన్నారు. నూతన విధానంలో ఆస్తి హక్కు కలిగిన వ్యక్తి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు లేకుండా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో బ్యాంకు రుణాలు పొందాలన్నా, క్రయ విక్రయాలు జరపాలన్నా అనేక ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను నకిలీ డాక్యుమెంట్లుగా సృష్టించేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పారు. ఇప్పటి వరకూ కొనసాగుతున్న పాత రిజిస్ట్రేషన్ విధానంలో ఆస్తి క్రయ విక్రయాలు సాఫీగా సాగుతుండగా నూతన విధానంలో బయోమెట్రిక్ వినియోగం వల్ల నూతన టెక్నాలజీ సాయంతో యజమాని ఆస్తిని అక్రమార్కులు తీసుకునే ప్రమాదం ఉందన్నారు. ఈ-పేమెంట్ ద్వారా స్టాంప్ డ్యూటీ ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారానే చేయాలనే నిబంధనల నిరక్షరాస్యులకు శాపంగా మారుతుందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో ప్రజలకు సహాయకారులుగా ఉంటున్న లక్షలాది దస్తావేజు లేఖరుల కుటుంబాలు రోడ్డున పడతాయని, పాత పద్ధతినే కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో పి.గోవర్ధన్, మెహమూద్, ఆర్.రాము, ఎ.సుధాకర్, కె.ప్రసాద్, కె.శ్రీనివాస్, ఎస్.మహేష్‌బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన కార్డు ప్రైమ్ 2.0ను వ్యతిరేకిస్తూ దస్తావేజు లేఖర్లు చేపట్టిన పెన్‌డౌన్ రెండోరోజైన గురువారం కొనసాగింది. ఆందోళనకు సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరపతయ్య మద్దతు తెలిపారు. టి.తిరుమలరావు, యు.భవాని, టి.ప్రవీణ్ కుమార్, ఎం.ప్రకాష్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-తెనాలి

రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంఘం పిలుపుమేరకు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నిరసన కొనసాగింది. సంఘం నాయకులు మాట్లాడుతూ నూతన విధానంతో కొనుగోళ్లు, అమ్మకాలు చేపట్టేవారికి తీవ్ర నష్టాన్ని చేకూరుస్తుందన్నారు. దస్తావేజు లేఖర్లుగా, స్టాంపు వెండర్లుగా, డిటిపి ఆపరేటర్లుగా జీవనాన్ని కొనసాగిస్తున్న వేలాది మంది ఉపాధి కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్.ఆంజనేయులు, వి.రామలింగాచారి, ఎన్.రాంబాబు, వై.పేరయ్య, జి.రాంబాబు, సీహెచ్ ప్రసాద్, వై.రవికుమార్, జి.ద్వారకాశ్రీను, ఎం.రాజేంద్రబాబు, టి.శ్రీధర్, బి.సురేష్ పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - మంగళగిరి : పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను అసిస్టెంట్ ఎలక్ట్రోలల్ రిజిస్ట్రేషన్ అధికారి కె.హేమమాలిని గురువారం పరిశీలించారు. భవనాల నాణ్యత, ఇతర సౌకర్యాలు పరిశీలించారు. ఓటరు సర్వేను బీఎల్వోలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరిశీలనలో ఎసిపి సిహెచ్ వెంకటేశ్వర్లు, బీఎల్వోలు పాల్గొన్నారు.

పత్తిలో పచ్చదోమ, రసం పీల్చే పురుగు

ప్రజాశక్తి - ఫిరంగిపురం : మండలంలోని మేరికపూడిలో గురువారం పొలంబడి నిర్వహించారు. పత్తి మొక్కలను పరిశీలించి పచ్చ దోమ, రసం పీల్చే పురుగులను గుర్తించినట్లు మండల వ్యవసాయ అధికారి కె.రమణకుమార్ తెలిపారు. నివారణకు ఇమిడా క్లోపేడ్ ను 0.5 మిల్లీ లీటర్లను ఒక లీటరు నీటికి కలిపి లేదా 0.5 గ్రాములను ప్రైడ్ అనే మందును లీటరు నీటికి కలిపి లేదా 1.6 గ్రాముల ఎసిఫేట్ అనే మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. లేదా 10 కిలోలు నూనె తీయని వేప పిండిని ఐదు లీటర్ల ఆవు మూత్రము, 10 లీటర్ల నీటిలో 12 గంటల పాటు నానబెట్టి ఒక ఎకరాకు పిచికారి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయాధికారి అన్నామణి, గ్రామ వ్యవసాయ సహాయకులు రాంబాబు, వ్యవసాయ విస్తరణాధికారి షేక్ సుభాని, రైతులు పాల్గొన్నారు.

యార్డులో హెల్త్ హాస్పిటల్ వైద్యశిబిరం

ప్రజాశక్తి-తెనాలి: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో పట్టణానికి చెందిన హెల్త్ హాస్పిటల్ బృందం గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని యార్డు చైర్మన్ అవుతు సీతానగేష్‌రెడ్డి ప్రారంభించారు. హమాలీలు, నిమ్మకాయల యార్డు వ్యాపారులు, యార్డు సిబ్బంది, రైతులకు బిపి, షుగర్, కంటి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. యార్డు ఉపాధ్యక్షులు వంపుగళ్ళ కృష్ణ, యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి జె.వి.సుబ్బారావు, యార్డు సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



సమస్యలపై సమావేశంలో కౌన్సిలర్ల ఏకరువు

ప్రజాశక్తి-తెనాలి

వార్డుల్లో సమస్యలు పేరుకుపోతున్నాయని, పలుమార్లు చెప్పినా పట్టించుకోవటంలేదని అధికార పక్ష కౌన్సిలర్లు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నశీం అధ్యక్షతన కౌన్సిల్ హాల్లో గురువారం నిర్వహించారు. తొలుత ప్రత్యేక సమావేశం నిర్వహించి కాంట్రాక్టు నియామకాలకు సంబంధించి ప్యానెల్ కమిటీలో కౌన్సిలర్లు కొమరాబత్తిని జయపాల్, అవుల కోటయ్య, తిరుమలశెట్టి సామ్రాజ్యంకు చోటు కల్పించినట్లు చైర్‌పర్సన్ ప్రకటించారు. అజెండా అంశాలు పూర్తికాగానే చైర్‌పర్సన్ ప్యానెల్ కమిటీని ప్రకటించారు. ప్యానెల్ కమిటీలో అన్నాబత్తుని పద్మజ, పెదలంక లక్ష్మీలావణ్య, షేక్ దుబాయ్‌బాబు, పేరం సంజీవరెడ్డిను నియమించినట్లు చైర్‌పర్సన్ ప్రకటించారు. అజెండా ఆమోదం తరువాత నిర్వహించిన ప్రశ్నోత్తరాల సమావేశంలో 23, 24, 25 వార్డు కౌన్సిలర్లు తోక శిరీష, పెదలంక లక్ష్మీలావణ్య, తాడిబోయిన రామయ్య సమస్యలు ఏకరువు పెట్టారు. రాజీవ్ గృహకల్ప వద్ద మురుగునీరు రోడ్డుపై పారుతోందని, డ్రెయిన్ల మరమ్మతులు చేపట్టలేదని, తీవ్ర దుర్గంధంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. గత సమావేశంలో డ్రెయినేజ్ సమస్యలు పరిష్కరిస్తామని చైర్‌పర్సన్ స్వయంగా చెప్పి పట్టించుకోలేదని అన్నారు. దీనిపై స్పందించిన ఎంఈ


సమస్యలు వివరిస్తున్న మహిళా కౌన్సిలర్లు... అధ్యక్ష స్థానంలో చైర్‌పర్సన్ (ఇన్‌సెట్)

నాగమల్లేశ్వరరావు సంబంధిత కాంట్రాక్టర్‌కు రెండుసార్లు నోటీసులు జారీ చేసినా స్పందనలేదని వివరించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ పనులు చేయని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, సాధ్యమైనంత త్వరగా డ్రెయినేజ్ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. 11వ వార్డు కౌన్సిలర్ కఠారి రత్నకుమారి మాట్లాడుతూ తమ వార్డులో తాగునీటి పైప్‌లైన్ నుంచి మురుగునీరు వస్తోందని చెప్పారు. దీనిపై ఏఈ చైతన్య స్పందించి తక్షణమే సమస్యను పరిష్కరిస్తామన్నారు. కౌన్సిలర్లు బోయపాటి అరుణ, అన్నం పిన్నారావు, షేక్ ఇస్మాయిల్, అవుల కోటయ్య ఆయా వార్డుల్లో సమస్యలను ప్రస్తావించారు. ఆయా సమస్యలపై చర్యలు తీసుకుంటామని చైర్‌పర్సన్ బదులిచ్చి, సమావేశం ముగిసినట్లు ప్రకటించారు. సమావేశంలో కమిషనర్ ఎం.జస్వంతరావు, అసిస్టెంట్ కమిషనర్ అనూష, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వర్సిటీ బోధనా పద్ధతుల్లో సమూల మార్పులు

రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

రాష్ట్రానికి నూతన ఆవిష్కరణలు ఎంతగానో అవసరమని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి అన్నారు. చదువు పూర్తయ్యాక ఉద్యోగాల్లో చేరడమే కాకుండా పరిశ్రమలను స్థాపించి పలువురికి ఉద్యోగాలను కల్పించాలని సూచించారు. నూతన ఆవిష్కరణల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక కెఎల్ యూనివర్శిటీలో 'ఆంధ్రప్రదేశ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ సమ్మిట్'ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలతో దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టమవు తుందన్నారు. రానున్న కాలంలో రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని 18 వర్సిటీల్లో భోధనా పద్ధతులను సమూలంగా మార్పు చేయడంతోపాటు విద్యార్థులు సమాజంలో అనుభవం ద్వారా నేర్చుకునే విద్యా విధానాన్ని తెస్తామని అన్నారు. గతంలో ఉన్న ఆరు నెలలు ఇంటెన్షిప్‌ను వర్చువల్ ఇంటెన్షిప్‌గా మార్పులు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు తరగతి గది బయట అనేక విషయాలను నేర్పడానికి జిల్లా ఉన్నతాధికారులతో కమిటీ వేస్తున్నట్లు చెప్పారు. వీసీ డాక్టర్ పార్థసారదివర్మ మాట్లాడుతూ తమ వర్శిటీలో ఉన్న ఎసిఐసి కేంద్రం ద్వారా రాష్ట్రంలో ఉన్న విద్యార్థులందరూ నూతన ఆవిష్కరణలు చేపట్టవచ్చని చెప్పారు. రూ.ఐదు కోట్ల వరకు ఎసిఐసి పరిధిలో నిధులు ఉన్నాయన్నారు. నూతన ఆవిష్కరణ చేపట్టిన విద్యార్థి పరిణితి ఆధారంగా రూ.10 లక్షల నుండి రూ.40 లక్షల వరకు నిధులు మంజూరవుతాయని వివరించారు. కార్యక్రమంలో ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్ ఎస్.డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.శరత్, ఎసిఐసి సిఇఒ వి.రమణ్‌కాంత్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఉమామహేశ్వరి, కెఎల్ టిప్ సిఇఒ అలోక్ గోవిల్, మేనేజర్లు బాబు హరికృష్ణ, టి.మహేష్ గౌడ్ పాల్గొన్నారు.



విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ పోస్టులకు నియామక ఉత్తర్వులు

ప్రజాశక్తి-గుంటూరు : ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ అత్యంత పారదర్శకంగా, మెరిట్ ప్రాతిపదికన అర్హత ఉన్న అభ్యర్ధులను ఎంపిక చేశామని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో ఉద్యోగాలు పొందిన విభిన్న ప్రతిభావంతులకు గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారితో కలసి నియామక ఉత్తర్వులు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో 49 విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ పోస్టుల ఖాళీల భర్తీ కోసం స్పెషల్ నియామక నోటిఫికేషన్ జారీ చేసి, దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. 49 పోస్టులలో 13 పోస్టులకు అర్హత వున్న వారి నుండి దరఖాస్తులు అందలేదని, 8 పోస్టులకు లోకల్ అభ్యర్ధుల క్లారిఫికేషన్ కోసం ప్రభుత్వానికి పంపించామన్నారు. మెరిట్ జాబితాలో ఎంపిక చేసిన 11 మందికి సంబంధించి మెడికల్ బోర్డు, ఇతర అంశాలకు సంబంధించి క్లియరెన్స్ పెండింగ్‌లో వుండడం వలన 17 మందికి నియామక ఉత్తర్వులు అందించినట్లు చెప్పారు. మిగిలిన వారికి కూడా త్వరలో నియామక ఉత్తర్వులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు, విభిన్న ప్రతిభావంతుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సువార్త అభ్యర్థులు పాల్గొన్నారు.

వాలంటీర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు: నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 207 వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న122 వార్డు వాలంటీర్ల పోస్టులను భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నగర కమిషనర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం అన్ని వార్డు సచివాలయాల్లో నోటీసు బోర్డుల్లో ఖాళీల వివరాలను ప్రచురిస్తామని తెలిపారు. ఈ పోస్టునకు 10వ తరగతిగానీ తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై (ఆధార్ కార్డులోని పుట్టిన తేది, 10వ తరగతి సర్టిఫికేట్‌లోని పుట్టిన తేదీ ఒకటై ఉండాలి), 2023 ఆగస్టు 31 నాటికి 18 ఏళ్లు నిండి, 35 ఏళ్లలోపువారు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తుదారుని ఆధార్ కార్డు, చిరునామా సంబంధిత మున్సిపాలిటీ పరిధికి సంబంధించి ఉండాలని, సెప్టెంబర్ 3 నుండి 6 వరకు ఆన్లైన్ ద్వారా http://40.81.241.107/APVOLUNTEER20/apVolunteer 090420201049.vt వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. సెప్టెంబర్ 7, 8 తేదీల్లో దరఖాస్తులను పరిశీలించి, 12, 13 తేదీల్లో మౌఖిక పరీక్షలు నిర్వహిస్తామని, ఎంపిక వారు సెప్టెంబర్ 15 నుండి విధుల్లో చేరాల్సి ఉంటుందని తెలిపారు.

బిహెచ్ కాలేజి విద్యార్థులకు బంగారు పతకాలు

ప్రజాశక్తి-గుంటూరు : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ స్నాతకోత్సవంలో స్థానిక బండ్లమూడి హనుమాయమ్మ డిగ్రీ కాలేజి విద్యార్థినులు ముగ్గురు బంగారు పతకాలు అందుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కౌసల్యాదేవి గురువారం తెలిపారు. అక్షితాజైన్ బి.కామ్ విభాగంలో ఓవరాల్ టాపర్‌గా, పూజాజైన్ అకౌంటింగ్‌లో దేవిశెట్టి అంకిత బోటనీలో బంగారు పతాలు సాధించారని తెలిపారు. ఒకే విద్యా సంవత్సరంలో ముగ్గురు విద్యార్థినులు బంగారు పతకాలు సాధించటం గర్వకారణంగా ఉందని కళాశాల అధ్యక్షులు డాక్టర్ బి.వి.విజయభాస్కర్ అన్నారు. ఉన్నతమైన విలువలతో విద్యను అందిస్తూ గత 33 ఏళ్లుగా విద్యార్థినులను తీర్చిదిద్దుతున్నట్లు కళాశాల సెక్రెటరీ సిహెచ్.శ్రీధర్ చెప్పారు.



ఎమ్మెల్యే సుచరిత వ్యక్తిగత కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు, నాయకులు

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్‌వాడీల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి, పరిష్కారానికి కృషి చేయాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు కోరారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇస్తున్న యూనియన్ నాయకులు గురువారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత కార్యాలయంలో ఆమె వ్యక్తిగత కార్యదర్శికి వినతిపత్రం అందచేశారు. తెలంగాణ కంటే అదనంగా వేతనాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్‌వాడీలందరికీ వర్తింపచేసే విధంగా నిబంధనలు సడలించాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ రెండేళ్లుగా రిటైర్ అయిన అందరికీ చెల్లించాలని, రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ ఇవ్వాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫర్నీచర్, వంటపాత్రలు, గ్యాస్ స్టవ్ తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. సొంత భవనాలున్న సెంటర్లకు ప్రహరీగోడలు, మరుగుదొడ్లు నిర్మించాలని, అన్ని సెంటర్లలో తాగునీటి సౌకర్యం కల్పనకు తగిన బడ్జెట్ ఇవ్వాలని విన్నవించారు. హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం నివారించాలని, రిటైర్మెంట్ వయోపరిమితిని 65 ఏళ్లకు పెంచాలని, ప్రతినెలా జీతాలు, బిల్లులు, ఇంటి అద్దెలు చెల్లించాలని తదితర అంశాలపై వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజి, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, యూనియన్ ప్రత్తిపాడు కార్యదర్శి కె.పద్మ, నాయకులు యు.శ్రీదేవి, పి.శివపార్వతి పాల్గొన్నారు.



మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడుకు రాఖీ కడుతున్న మహిళా కార్పొరేటర్లు

మేయర్‌కు రాఖీలు కట్టిన మహిళా కార్పొరేటర్లు

ప్రజాశక్తి-గుంటూరు

సోదరీ, సోదరుల మధ్య ప్రేమ, ఆప్యాయతలకు చిహ్నంగా రాఖీ పండుగ నిలుస్తుందని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. గురువారం రాఖీ పండుగని పురస్కరించుకొని నగర పాలక సంస్థ మహిళా కార్పొరేటర్లు మేయర్‌కు సంపత్ నగర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి రాఖీలు కట్టారు. మేయర్ మాట్లాడుతూ ఎటువంటి రక్తసంబంధమూ లేకపోయినా నగర పాలక సంస్థ మహిళా కార్పొరేటర్లు అందరు తనని ఒక అన్నాలా, ఒక తమ్ముడిలా భావించి రాఖీలు కట్టారని, వారందరికీ అన్నలా, తమ్ముడిలా ఉంటానని అన్నారు. కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ నాయకురాలు షేక్ నూరి ఫాతిమా, నగర పాలక సంస్థ మహిళా కార్పొరేటర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఎత్తు కొలుస్తున్న పోలీసులు.. పరుగు పోటీలో అభ్యర్థులు..

మహిళా అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి





గుంటూరు రేంజి పరిధిలో ఎస్ఐ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా మహిళా అభ్యర్థులకు గురువారం స్థానిక పోలీసు పేరేడ్ గ్రౌండ్స్‌లో దేహదారుఢ్య పరీక్షలు ఐజి పాల్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. అభ్యర్థులు గుంటూరు ఎస్పీ ఆరీఫ్ హఫీజ్, ఒంగోలు పోలీసు శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ ఎ.ఆర్.దామోదర్, గుంటూరు అదనపు ఎస్పి సుప్రజ, నెల్లూరు అదనపు ఎస్పి హైమవతి పరీక్షలు నిర్వహించారు. ఎత్తు, బరువు, పరుగు, లాంగ్‌జంప్, హైజంప్ తదితర పరీక్షలు జరిగాయి. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుంచి అభ్యర్థులు హాజరయ్యారు. మహిళా ఎస్సై అభ్యర్థులకు మహిళా అధికారుల పర్యవేక్షణలో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఐజి తెలిపారు.

ఓటర్ల వద్దకు జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-తెనాలి

ఓటరు జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 ప్రక్రియను గురువారం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి పరిశీలించారు. మండలంలోని చావవారిపాలెం వచ్చిన కలెక్టర్ తొలుత బిల్వోలతో మాట్లాడారు. చనిపోయిన వారి ఓట్లు, డూప్లికేట్, షిఫ్టింగ్ ఓట్ల వివరాలు తెలుసుకున్నారు. ఓట్ల తొలగింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఓటర్లతోనూ మాట్లాడారు. జాబితాలో తొలగించిన వారి పేర్లను, వారి ఇంటికి వెళ్లి పరిశీలించారు.

అంగన్‌వాడీ సెంటర్ నిర్వహణ లోపంపై ఆగ్రహం

గర్భిణులు, బాలింతల్లో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన సేవలందించేందుకు ఐసిడిఎస్, వైద్యారోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. రూరల్ గ్రామం చావావారిపాలెం, అంగలకుదురులో పర్యటించిన ఆయన ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పనులు, మధ్యాహ్న భోజనం, పిహెచ్‌సిల్లో రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి జగనన్న గోరుముద్ద రుచి చూశారు. నాడు-నేడు పనులు త్వరితగతిన పూర్తికావాలన్నారు. చావావారిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో ఫ్లోరింగ్ కుంగిపోవటం, విద్యుత్ సరఫరా లేకపోవటంపై అంగన్‌వాడీ టీచర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ పీడీని ఫోన్‌లో ఆదేశించారు. వెంటనే విద్యుత్ పునరుద్ధరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అంగలకుదురు నార్త్ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ కేంద్రంలో లబ్ధిదారులుగా ఉన్న గర్భిణులు, బాలింతలు, చిన్నారుల వివరాలను పరిశీలించారు. వైఎస్సార్ సంపూర్ణపోషణ కిట్ల పంపిణీపై అంగన్‌వాడీ టీచర్ ద్వారా తెలుసుకున్నారు. గర్భిణుల వివరాల నమోదు, వారిలో రక్తహీనత గురించి మందులు పంపిణీ, వైద్య పరీక్షలు చేయించటంపై ఎఎన్ఎంలు శ్రద్ధ వహించాలన్నారు.

వికలాంగ పింఛనుపై విచారణ

గ్రామానికి చెందిన చిట్టాబత్తిని ఎలిజబెత్ కలెక్టర్‌ను కలిశారు. తన కుమారుడు నడవలేని స్థితిలో మంచంలో ఉన్నాడని, వేలిముద్రలు కూడా పడటం లేదని, ఫలితంగా సదరం సర్టిఫికెట్ మంజూరవక వికలాంగ పింఛను నిలిచిపోయిందని తెలిపారు. స్పందించిన కలెక్టర్... ఎలిజబెత్ ఇంటికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. డీసిహెచ్ డాక్టర్ హనుమంతరావు, డిఆర్‌డిఎ పీడీ హరనాథ్‌తో ఫోన్‌లో మాట్లాడి సదరం సర్టిఫికెట్ ఇప్పించి, పింఛను మంజూరు చేయాలని ఆదేశించారు. నివేశన స్థలం, శ్మశానానికి స్థలం కేటాయింపు వంటి సమస్యలపై గ్రామస్తులు తన దృష్టికి తెచ్చిన అంశాలపై చర్యలు తీసుకోవాల్సిందిగా తహశీల్దార్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట సబ్‌కలెక్టర్ గీతాంజలిశర్మ, తహశీల్దార్ కె.రవిబాబు, ఎఇఒ ఎం.లక్ష్మినారాయణ, పంచాయతీ కార్యదర్శులు వైవిడి ప్రసాద్, జి.ప్రసాద్ ఎన్నికల డిటి ప్రసాద్, సూపర్‌వైజర్ వాసు, బిఎల్వో గీత, పిఆర్ ఇఇ ముత్యంబాబు, డిఇ జివోవిఎస్ గుప్త, ఎఇ వెంకటేశ్వర్లు, సిడిపిఒ సునీత ఉన్నారు.



చావవారిపాలెంలో ఓటర్లతో మాట్లాడుతున్న గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి



సమీక్షలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్

రక్తహీనతను తగ్గించడానికి బంగారుతల్లి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

విద్యార్థినుల్లో రక్తహీనతలను తగ్గించేదుకు 'బంగారు తల్లి' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని 23వ తేదీ నుండి ప్రారంభించనున్నట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ప్రకటించారు. దీనిపై తహశీల్దార్లు, ఎంఇఒలు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలు నుండి గురువారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 55 వేల మంది విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించగా 44 వేలకుపైగా విద్యార్థినుల్లో రక్తహీనత ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. దీన్ని తగ్గించేందుకు బంగారు తల్లి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ప్రతి మూడు నెల్లకోసారి రక్త పరీక్షలు నిర్వహించి ఆ వివరాలను కార్డుల్లో నమోదు చేసి తల్లిదండ్రులకు పంపాలని, తల్లిదండ్రుల సంతకం అనంతరం పాఠశాలలో భద్రపరచాలని చెప్పారు. బడి బయటి పిల్లలు 19423 మందిని గుర్తించగా వీరిలో 18241 మందికి రక్త పరీక్షలు నిర్వహిస్తే 12137 మందికి రక్తహీనత ఉన్నట్లు నిర్ధారణైందన్నారు. కార్డుల ముద్రణకు ఒక్కో కార్డుకు రూ.15 చొప్పున దాతల నుండి లేదా తల్లిదండ్రులే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నగదు జిల్లా విద్యాశాఖాధికారి ఖాతాలో జమయ్యేట్లు చూడాలన్నారు. బడి నుండి ఇంటికి వచ్చిన పిల్లలకు పౌష్టిక ఆహారం అందించేలా తల్లి తండ్రులలో అవగాహనా కల్పించాలన్నారు. విజ్ఞాన్ సంస్థ ద్వారా ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తున్నామని, దానిలో ఎప్పటికప్పుడు వివరాలు భౌతికముగా ఎఎన్ఎం ఆన్‌లైన్‌లో మహిళా శిశు సంక్షేమ కార్యదర్శి పొందుపరచాలని సూచించారు. దీనిపై మండల స్థాయిలో వచ్చే మంగళవారం సమావేశాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డిఇఒ శామ్యూల్, ఐసిడిఎస్ అధికారి అరుణ, రీజనల్ ఇంటర్ మీడియట్ అధికారి జుబెరు పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపుపై శిక్షణ

ప్రత్యేక సారాంశ సవరణ-2024 (ఎస్-ఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లాలోని 7 నియోజకవర్గాలకు ప్రత్యేకాధికారులను నియమించి వారికి గురువారం ఉదయం ఓటర్లు జాబితా సవరణపై జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో ఎస్ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాలులో గురువారం శిక్షణిచ్చారు. తొలగించిన ఓటర్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, మొదటిగా బూత్ లెవెల్ ఆఫీసర్ పరిశీలించి ఇచిన నివేదికను ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ధ్రువీకరించి తగిన నమూనాలో నియోజకవర్గ ప్రత్యేకాధికారికి ఇస్తారని అన్నారు. ప్రత్యేకాధికారి పరిశీలన అనంతరం నిర్దిష్ట నమూనాలో జిల్లా ఎన్నికల అధికారికి అందించాలని చెప్పారు. ప్రత్యేకాధికారి స్థాయిలో సుమారు 500 మంది తొలగించిన ఓటర్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి కారణాలను నమోదు చేయాలన్నారు. ఓటర్ల తొలగింపుపై డిఆర్ఒ వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ ట్రేడింగ్, మార్కెటింగ్ అధికారి సూర్యప్రకాష్‌రెడ్డి, హార్టికల్చర్ అధికారి బెన్ని, పుడా వైస్ చైర్మన్ శ్రీనివాసరావు, జిల్లా మైనర్ ఇరిగేషన్ అధికారి ఆంజనేయులు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ వరలక్ష్మి, డ్వామా పీడీ జోసెఫ్ కుమార్ పాల్గొన్నారు.